## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగొద్దు



16లో.. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 27, నవంబర్ 2024 | 16 పేజీలు


# చలి పంజా



**హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త:** చలి పంజా విసురుతుంది. నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు కూడా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు గజ్జున వణుకుతున్నారు. కూలర్లు, ఏసీలు మూలనపడ్డాయి. తిరిగి వేసవికాలంలోనే వాటిని ఉపయోగించనున్నారు. విద్యుత్తు వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా వేసుకోని పరిస్థితి. బిర్రుగా రెండు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలి నుండి తట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మందపు బ్లాంకెట్ కొనుగోలు చేసుకుంటున్నారు. చలి నుండి తట్టుకునేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. అర్ధరాత్రి సమయంలో చల్లటి గాలులు వేస్తున్నాయి. పగటి సమయంలో కూడా చల్లటి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి ప్రభావానికి ప్రజలు గురవుతున్నారు.



- గజ గజ వణుకుతున్న జనం
- తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- తగ్గిన విద్యుత్తు వాడకం
- మూలనపడ్డ కూలర్లు, ఏసీలు
- షట్టర్లు, మంకీ క్యాప్‌లకు పెరిగిన డిమాండ్

2 లో..

## ప్రతి ఇంటికీ అభివృద్ధి ఫలాలు

- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్తన్న
- గణపురం ప్రజాపాలన విజయోత్సవ సభలో పాల్గొన్న మంత్రి సీతక్క

ప్రభాతవార్త ప్రతినిది, జయశంకర్ భూపాలపల్లి: అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేర్చాలాని తపనతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి కష్టపడుతున్న వ్యక్తి గండ్ర సత్యనారాయణ రావు అని పేర్కొన్నారు. శాసనసభ్యుని తపనంత అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజానాయకుడు సత్యనారాయణ రావు ..



2 లో..

## సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి : కలెక్టర్



ప్రభాతవార్త సుబేదారి: సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎన్యుమరేటర్ల...

## వైద్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలి

డిఎంఅండ్ హెచ్ఓ డా.సాంబశివరావు

చెన్నారావుపేట, ప్రభాతవార్త

సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలతో సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. చెన్నారావుపేట, ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించి ఉద్యోగులకు..



16లో..

# పంజా విసురుతున్న చలి

మొదటిపేజీ తరువాయి

రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రాత్రి 7 దాటిందంటే చలి తీవ్రత పెరుగుతుంది. కార్లు తదితర వాహనాల్లో రాత్రి వేళల్లో ఏసీ కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మునుముందు మరింత ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది జనం దగ్గు, జలుబు బారిన పడుతున్నారు. పలువురు జ్వరాలకు గురవుతున్నారు. ఆరోగ్యంపై చలి పంజా ప్రభావం చూపుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జనం చలికి వణికి పోతున్నారు. ముఖ్యంగా ఈ చలికి వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి. రెండు సంవత్సరాల లోపు పిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎంత జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం లేవగానే దుప్పటి తీస్తే చలి కొరికేస్తుంది. ఎంతోమంది చలిమంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్, వచ్చే జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. జ్వరాలు, దగ్గు, జలుబుతో ఎంతోమంది ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. చలి వాతావరణంలో పిల్లలపై ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు అంటున్నారు. హైపో తెర్మియా అంటే శరీరము చల్లబడడంతో సమస్యలు వస్తాయంటున్నారు. అందుకే పిల్లలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో పిల్లల్లో ఆకలి సైతం మందగిస్తుంది. ఈ క్రమంలో పిల్లలు మరింత నీరసపడిపోతారు. వారి చర్మం కూడా ఎండిపోతుంది. దురద పెరుగుతుంది. పెదాలు పగిలి మంటతో బాధపడతారు. అంతేకాకుండా ఆస్తమా ఉన్నవారు చలి బారిన పడితే మరింత ఎక్కువవుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కూడా దాడి చేసే ప్రమాదము పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని డాక్టర్లు సూచిస్తున్నారు. గోరువెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. చలిగాలి చెవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. వెచ్చని దుస్తులు ధరించి చలి బారి నుండి బయటపడాలంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చలి తీవ్రతకు తట్టుకునేందుకు డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. వృద్ధులు, పిల్లలు ఇళ్లకు పరిమితం కావడం మంచిది అంటున్నారు. చలికాలంలో ఉదయం ఎనిమిది గంటలకు ముందు, సాయంత్రం 6 గంటల తర్వాత పిల్లలను బయట తిప్పవద్దన్నారు. ఇంట్లో పెద్ద వాళ్లకు దగ్గు జలుబు ఉంటే చిన్న పిల్లలకు దూరంగా ఉండాలి. లేకపోతే మాస్కు ధరించాలి. దగ్గు జలుబుతో పాటు జ్వరం వస్తే పిల్లల డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

నడికూడ ఎమ్మార్వో నాగరాజు

నడికూడ,ప్రభాతవార్త: నడకూడ మండల కేంద్రంలో ఐకేపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని నడికూడ ఎమ్మార్వో నాగరాజు పరిశీలించి తనఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పౌల్ట్రీ ఫామ్ పనులను శంకుస్తాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి

నడికూడ,ప్రభాతవార్త:

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈజిఎస్ నిదులతో మంజూరయిన పౌల్ట్రీ ఫామ్ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మంగళవారం శంకుస్తాపన చేశారు.నడికూడ గ్రామపంచాయతీ పరిదిలోని గొల్లపల్లికి చెందిన జీల శ్రీనివాస్‌కు పౌల్ట్రీ ఫామ్ కోసం 3 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.ఫామ్ పనులను శంకుస్తాన చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ ఎంపిడిఓ శ్రీనివాస్,నడికూడ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,నడికూడ పంచాయతీ కార్యదర్శి సందీప్,ఫీల్డ్ అసిస్టెంట్ రాములు,నడికూడ మండల,గ్రామ కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనులు లేని సమయంలో ఉపాధి పనులు ఎంతో ఉపకరణనిస్తాయి

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

సంగెం, నవంబర్ 26, ప్రభాతవార్త

పనులు లేని సమయంలో ఉపాధిహామి పనులు ఎంతో ఉపకరణనిస్తాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా జరుపుకుంటున్న ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున సంగెం మండల పరిధిలోని కుంటపల్లి గ్రామంలో ఉపాధిహామి పథకం ద్వారా చేపడుతున్న పొలం బాట పనులకు గీసుగొండ మండల పరిధిలోని ఊకల్ గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరి అయిన ఫారంఫండ్ పనులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూలీలతో పనిదినాలు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, ఆరోగ్య సమస్యలు పనిలో కల్పిస్తున్న సమయాలు, బిల్లుల చెల్లింపులు పలు అంశాలపై కూలీలతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు పనులు దొరకని సమయంలో ఉపాధిహామిపనులు చేయడం వల్ల వారి కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తాయని ఉపాధి హామి పనుల ద్వారా వచ్చిన డబ్బులు వారి దైనందిన జీవితంలో నిత్యవసరాలకు ఎంతో తోడ్పడుతాయని కుటుంబంలోని ప్రతి ఒక్కరు ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఉపాధిహామి పనులపై నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సంబంధిత అధికారులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధిహామి పనులతో ఎక్కువ మంది కూలీలను వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ఒక్క కూలీ కూడ మిస్‌కాకుండా దినవారిగా వారియొక్క రికార్డును క్షుణ్ణంగా వ్రాయాలని కూలీ వారికి కావాల్సిన వసతులు కల్పించాలని బిల్లులను జాప్యం లేకుండా తయారు చేసి సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని ఎలాంటి ఫిర్యాదులు రావద్దని ఆయన అధికారులకు సూచించారు. ఉపాధి పనుల ద్వారా రైతుల వ్యవసాయ పొలాలకు బాటలు వేయడం మొరం పోయుట కల్వార్టుల నిర్మాణం వనమహోత్సవంలో భాగంగా నర్సరీల పెంపకం, తాపీ, ఈత వివిధ రకాల ఫలమొక్కలను నాటించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా పరకాల నియోజకవర్గ ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగ ప్రతులను చదివి కూలీలచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధిపనుల్లో వంద రోజులు పనులను ఎవరైతే పూర్తి చేశారో వారిని శాలువాలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, గీసుగొండ మండల తహసీల్దార్, ఎంపిడివోలు, మండల, ఇతర అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, చాడ కొమురారెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జనగాం రమేష్, మండల నాయకులు కందకట్ల నరహరి, కట్ల నాగరాజు, మెట్టుపల్లి రమేష్, గీసుగొండ మండల ఎంపిపి బొమ్మగాని సౌజన్య, వీరగోని రాజ్‌కుమార్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు

మొదటిపేజీ తరువాయి

అని కొనియాడారు. మంగళవారం రాజ్యాంగం ఏర్పాటు జరిగిన 75 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ శుభ సందర్బంగా విజయోత్సవ సభ నిర్వహించుకోవడం చాలా గర్వంగా ఉందని, ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం లేకుంటే భారతీయులకు ఎవరికి ప్రశ్నించే, జీవించే అందరూ సమానమే హక్కులు లేకుండా పోయేవని తెలిపారు. మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని అందిస్తే దాన్ని ఆమోదించినటువంటి మహనీయుడు నెహ్రూ అని అన్నారు. నెహ్రూ కుటుంబం పేదలకు భూములు పంచాలి, సమానత్వం ఇవ్వాలి, రిజర్వేషన్స్ అమలు, అభివృద్ధి చేయాలని తపన బడిన కుటుంబం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి వడ్డీ లేకుండా మహిళా సంఘాలకి రుణాలు ఇస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200లోపు యూనిట్లు ఉచిత కరెంటు, పరిశ్రమలు ఏర్పాటు,యునిఫామ్స్ కుట్టే పనులు, మహిళా క్యాంటీన్లు, మహిళలకు పౌల్ట్రీ ఫామ్స్, గేదెలు పెంపకం వంటి వ్యాపారాలు చేసేందకు 19 రకాల వ్యాపారాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటుందని..ఆకుటుంబం సంతోషంగా ఉంటే...ఆ ఊరు సంతోషంగా ఉంటుందని కాబట్టే ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అత్యం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. డా.బిఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ఏ సమాజం అయిఎ మహిళల అభివృద్ధి పథంలో ముందుంటారో ఆ సమాజం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. డిసెంబర్9వ తేదిన నుండి మహిళలు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో వ్యాపారాలు చేసుకునేందకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం అని చెప్పి ఊరోకో ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం సంవత్సరంలోపే 53 వేల ఊద్యోగాలు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. పిల్లలకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ చేయలేదని కానీ 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. 2.లక్షలకు పైబడిన మిగిలిన రుణాలను కూడా లెక్కలు వేయడం జరిగిందని దాదాపు 10వేల కోట్లు ఖర్చుతోందని అంచనా వేసినట్లు తెలిపారు. ఆడబిడ్డలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తుంటే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు, పేదింటి బిడ్డలు మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని అట్టి పథకాన్ని చూసి ఓర్వలేక పోతున్నారని తెలిపారు. పేదలకు లాభం జరిగే విధంగా ప్రభుత్వం కృషి తచేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. నిరుపేదలకు నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ కమీటీలు వేసి ఇల్లు లేని వారిని నిరుపేదలను గుర్తిస్తున్నామని, మొదటి ప్రాధాన్యతగా వారికి ఇండ్లు ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత మోడల్ పాఠశాలలు నిర్మించనున్నామని అన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు కోట్లు రూపాయలు వడ్డీ కడుతూనే ప్రజలకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టినందకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. గుర్రంపేట వెళ్లాలంటే రోడ్డు దాటలేక చాలా ఇబ్బందులు పడేవాళ్ళమని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు కృషితో 15 కోట్ల రూపాయలు మంజూరు చేసామని నేడు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గణపురం నుండి గుర్రంపేట, చెల్పూర్ వరకు రెండు వరసలు రహదారిగా అభివృద్ధిగా చేస్తామని చర్యలు తెలిపారు. గణపురం మండలంలో మహిళాశక్తి భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. సత్యనారాయణరావుతో కలిసి తప్పక ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు నియోజకవర్గాలను ఒకే నియోజకవర్గంగా భావించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రాంతాన్ని తీసుకొచ్చి అన్ని సమస్యలు సాధనకు కృషి చేస్తామని అన్నారు. అప్పుడు ఇప్పుడు కూడా ప్రజల పక్షానే ఉంటూ ప్రజల కష్టాలను పంచుకుంటామని మంత్రి తెలిపారు.నియోజకవర్గంలో గల్లి గల్లి తిరుగుతూ ప్రజల కష్టాలు, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. సత్యనారాయణరావు నేను ఇద్దరం కలిసి ఈ రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వమని మంత్రి తెలిపారు. ఈ సందర్బంగా ప్రజలకు మంత్రి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

-భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. మేము ప్రజా సేవకులమని, ప్రజల కష్టాలు, సమస్యలు తీర్చడమే ధ్యేయంగా రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నామని అన్నారు. అభివృద్ధితో పాటు పేద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎన్నికల వాగ్దానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భూపాలపల్లిలో ప్రజలు కల్పించిన అవకాశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతన్నలు నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిష్పక్షపాతంగా, నిజాయితీగా,ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పనిచేస్తూ మీకు సేవకులుగా ఉన్నామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తనకు జన్మనిస్తే..రాజకీయంగా మండల ప్రజలు నాకు జన్మనిచ్చారని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవ సభకు మంత్రి సీతక్క విచ్చేసారని అభినందించారు. మహిళలకు ఉచిత బస్సు, 200 లోపు యూనిట్లు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, ఆరోగ్యశ్రీ పథకం పెంపు, పేదలందరికి ఇల్లు కట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. 4.50 లక్షలు ఇల్లు కట్టించే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. పేదలందరికి ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో ఇండ్లు లేని వారందరికి ఇల్లు కట్టించి తీరుతామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసిందని అట్టి అప్పులకు నెలకు 63 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, ఆర్థికంగా ఎన్ని ఎదురైనప్పటికి ఇచ్చినటువంటి మాటకు కట్టుబడి మీకు సేవ చేసే కార్యక్రమాలను, అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు సహకారంతో కోటగుళ్లు, పాండవుల గుట్ట, బుగులోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి 1.50 కోట్లు రూపాయలతో ప్రజల అభివృద్దిలో జవాబుదారిగా ఉంటామని..ఈ ప్రభుత్వానికి మీ ఆశీర్వాదాలు మీ దీవెనలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ప్రతిజ్ఞ చేపించారు. అంతకుముందు వెల్తుర్లపల్లి క్రాస్ రోడ్ నుండి గుర్రంపేట(వయా కొండాపూర్) వరకు 15 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.





# నాటు సారా రవాణా దారుడిపై పీడీ చట్టం

నర్సంపేట, నవంబర్ 26, (ప్రభాతవార్త)

జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాను నిర్మూలించడానికి విస్తృతమైన తనిఖీలు దాడులు నిర్వహించారు. అయినప్పటికీ కొంతమంది వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా తరచుగా నాటు సారా తయారీ, రవాణా, అమ్మకం వంటివి చేస్తున్నారు. నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియ అనే వ్యక్తి కూడా తరచుగా నాటు సారా తయారు చేస్తూ మరియు రవాణా చేస్తూ ఎక్సైజ్ సిబ్బందికి పట్టుబడినాడు. అతనిపై అనేక కేసులు నమోదయి ఉన్నందున జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ద్వారా జిల్లా కలెక్టర్‌కి నివేదిక సమర్పించగా కలెక్టర్ ఆదేశాల మేరకు అట్టి



వ్యక్తిపై పిడి చట్టం ప్రయోగించి అతడిని చర్లపల్లి సెంట్రల్ జైలు నందు నిర్బంధంచారు. ఈ పిడి చట్టం నమోదుకు కృషి చేసిన అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ మురళీధర్, ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, ఎస్సైలే శార్వాణి, రాజన్న మరియు సిబ్బందిని ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు మరియు జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్‌కుమార్ అభినందించారు.

**నాటు సారా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు...:** వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం రవానా చేయడం అమ్మడం నాటుసారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయడం జరుగుతుంది. బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం అయినప్పటికీ మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుంది. కాబట్టి ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటు సారా యొక్క నేరాలను విడిచిపెట్టమని హెచ్చరించారు.

# అభివృద్ధికి మూలం సైన్స్

**-నర్సంపేట ఎమ్మెల్యే**

**దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, నవంబర్ 26, (ప్రభాతవార్త)



అభివృద్ధికి మూలం సైన్స్ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు విద్యా విజ్ఞానిక ప్రదర్శన నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి వనరుల పెంపునకు సైన్స్ దోహదం చేస్తుందన్నారు. సైన్స్ ఫెయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల విద్యార్థులలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు. బాలలు అనారోగ్య బారిన పడకుండా సేంద్రీయ వ్యవసాయ ద్వారా తయారైన ఆహారం తినాలని తెలిపారు. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశమని, నూతన టెక్నాలజీని విద్యార్థులు ఆవిష్కరించి భావి శాస్త్రవేత్తలుగా తయారై ఉత్పత్తిని పెంపొందించే పనిముట్లు, వంగడాలను కనిపెట్టాలని కోరారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విషయాలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతికపైన విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు, ఇన్స్పైర్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఎమెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సైన్స్ ఫేర్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాల వెలికిలోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా దేవి, వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్‌డిఓపి ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉండ్రాతి సుజన్ తేజ, కె సుభాష్ నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, శివాని పబ్లిక్ స్కూల్ మోతె సమ్మిరెడ్డి కరస్పాండెంట్ రాహుల్ వర్మ తదితరులు పాల్గొన్నారు. 147 ఇన్స్పైర్ ప్రాజెక్టులను 450కి పైగా ఆర్బివిపి ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన ప్రారంభ నృత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.

## ఇన్స్పైర్ ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు

నెక్కొండ, నవంబర్ 26, (ప్రభాతవార్త)



నెక్కొండ మండలం జెడ్పిహెచ్ఎస్ అప్పలరావుపేట విద్యార్థి దలదుల అఖిల్, గైడ్ టీచర్ శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో రూపొందించిన ఇండోర్ పొల్యూషన్ నియంత్రణ ప్రాజెక్టును ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభినందించారు. ఇండోర్ పొల్యూషన్ రెడ్యూసింగ్ ప్రాజెక్టు జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురిని ఆకట్టుకుంది. వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేట మండలం మహేశ్వరం శివాని పాఠశాలలో మూడురోజుల పాటు జరుగుతోంది. ఇందులో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గైడ్ టీచర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థి అఖిల్ అంతర్గత కాలుష్య నియంత్రణ ప్రాజెక్టు రూపొందించి ప్రదర్శించారు. ఇంటిలో వాడే వివిధ రకాల పరికరాలు, ఉత్పే రకాలతో గాలిలో కాలుష్యం పెరుగుతుందని, బెంజిన్, ఫార్మాల్డిహైడ్ తదితర కారకాలు ఇళ్లలో నివాసించే వారిలో శ్వాసకోశ వ్యాధులకు దీర్ఘకాలిక అనారోగ్యానికి కారణమవుతున్నాయని చూపించారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అంతర్గత కాలుష్యాన్ని నియంత్రించి న్యాచురల్ ప్యూరిఫైయర్స్‌గా పేరొందిన ఇండోర్ ప్లాంట్స్‌ను పెంచాలని సూచించారు. తక్కువ ఖర్చుతో గాలి నాణ్యతను మెరుగుపరుచుతూ ఇంటికి శోభను తెచ్చిపెడతాయని ఈ మొక్కల వినియోగంపై దృష్టి సారించాలని ప్రాజెక్టు ద్వారా తెలియచెప్పాడు. మంగళవారం నాటి పదర్శనలో ఇది పలువురిని ఆకట్టుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థి అఖిల్, గౌడ్ టీచర్ శ్రవణ్‌ను అభినందించి ప్రోత్స హించారు.

## వ్యవసాయ బావిలో పడి గొర్రెల కాపరి మృతి

దుగ్గొండి, నవంబర్ 26, (ప్రభాతవార్త)

ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన దుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. మృతిడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన గొర్రెల కాపారి కోట మల్లయ్య(61) గొర్రెలను కాస్తూ జీవనం గడిపేవాడన్నారు. ఇదే క్రమములో గ్రామానికి చెందిన లాసాని శ్రీనివాస్ వ్యవసాయ భూమి వద్ద గొర్రెల మందను పెట్టాడన్నారు. అక్కడ ఉన్న తన కుమారుడికి ఇంటి నుండి టీఫిన్ బాక్స్ తీసుకొని వెళ్తుండగా ప్రమాదశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య పద్మ, కుమారులు నవీన్, రాజ్‌కుమార్ ఉన్నారన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామ జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న నిందితులు అరెస్టు

నర్సంపేట, నవంబర్ 26, (ప్రభాతవార్త)



అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులు అరెస్టు అయినట్లు ఎక్సైజ్ సీఐ రమణమూర్తి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపురం మండల కేంద్రానికి చెందిన పుల్లూరు రాజేష్, గొట్టుకుల నవీన్ అను వీరిద్దరు చిన్ననాటి స్నేహితులు గతంలో వీరిద్దరు హైదరాబాద్ నందు గల బోడుప్పల్‌లోని ఒక వాటర్ ప్లాంట్ నందు పని చేసిన సమయంలో గంజాయి తాగుడకు అలవాటు అయినారు. అప్పటి నుండి వారు తరుచు గంజాయి తాగుచు ఉండేవారు. అలా వారు ఇద్దరు కలిసి తమ గ్రామం అయిన ఖానాపురం నుండి హైదరాబాద్‌కి వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియని మహిళ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసుకొని తిరిగి తమ స్వగ్రామం అయిన ఖానాపురంకి వస్తుండగా నర్సంపేటలోని మహబూబాబాద్ రోడ్డులో గల బైరవ వైన్స్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న నర్సంపేట పోలీసుకి పట్టుబడ్డారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి 440 గ్రాముల ఎండుగంజాయి దాని విలువ 11000, ఒక సెల్‌ఫోన్ 1 ద్విచక్ర వాహనం రికవరీ చేసి పై ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కి తరలిచారు. ఇట్టి కేసును చేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్‌హెచ్‌వో రమణమూర్తి, ఎస్ఐ అరుణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం.బాబు, పోలీస్ సిబ్బంది రవి, రమేష్, నాగరాజు, మన్‌సింగ్, రవీందర్, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## సంక్షేమ పథకాలు
## నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, నవంబర్ 26, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం ప్రజా పాలన ప్రజా విజాయోత్స వాలలో పాల్గొని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కార్యకర్తలు అవగాహన వచ్చేవిధంగా చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వ్యవసాయ పనులు ఉన్నప్పుడు పెట్టావద్దారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఎంపిక చేసి కూలీలకు పనులు కల్పించేవిధంగా చేయాలన్నారు. రైతులకు అనుకూలంగా బావిపూడిత పనులు ప్రవేశపెట్టాలన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే పనులు ప్రవేశపెట్టి ఆదుకోవాలన్నారు. గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలల్లో, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా చేయాలన్నారు. ప్రజలు మట్టి రోడ్లతో ఇబ్బంది పడకుండా సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నామన్నారు. అనంతరం ఉపాధి హామీ వంద రోజులు పూర్తయిన కూలీలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సింహారెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి, జెడ్పిసీఓ రాంరెడ్డి, డిపిఓ కల్పనదేవి, ఆర్డీఓ పోలో ఉమారాణి, పీడీ కౌసల్య, మండల ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మీ, ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి, ఎమ్మార్వో రఘుచంద్రరెడ్డి, ఏపిఎం రాజ్‌కుమార్, ఏపిఓ శ్రీనివాస్, ఈసీ రాజు, సీసీలు పద్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే సిసిరోడ్లు ప్రారంభం

ఇనుగుర్తి, నవంబర్ 26, (ప్రభాతవార్త)

పేదల ఆర్థిక అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని స్థానిక ఎమ్మెల్యే డా. మురళీనాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 21మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులతోపాటు ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.10లక్షలతో ఇనుగుర్తి, లాలు తండాలో సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... లాలు తండాకు నూతన జిపి భవనం రూ. 20లక్షలతో నిర్మించడానికి అనుమతులు వచ్చాయన్నారు. రైతులకు ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని మద్దతు ధరతోపాటు రూ. 5వందల బొనస్‌ను ఇస్తుందన్నారు. చెక్కుల పంపిణీలో దివ్యాంగురాలు మామునూరు సరిత తన కూతురు గౌతమి చెక్కు తీసుకోవడానికి మందిలో ఎమ్మెల్యే వద్దకు రాలేకపోవడంతో ఎమ్మెల్యే స్వయంగా దివ్యాంగులరాలు వద్దకు వెళ్ళి చెక్కును అందించడం పట్ల పలువురు హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గంట సంజీవరెడ్డి, ఎంపిడిఓ క్రాంతి, డిటి రవి, ఏఈ విద్యాసాగర్, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, కుమార్, మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, బైరు శ్రీనివాస్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మహాదేవపూర్(కాటారం), నవంబర్ 26, (ప్రభాతవార్త)

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన జూకంటి రాజన్న(41) అనే వ్యక్తి మద్యానికి బానిసై కడుపునొప్పితో బాధపడుతూ, సోమవారం కడుపునొప్పి ఎక్కువకావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు భార్య జూకంటి స్వరూప ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంగారంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కాటారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కాటారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో రాజ్యాంగ ఉపోద్ఘాతం పఠణం చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ మాట్లాడుతూ..దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పని చేయాలని, రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ కృషి అనిర్వచనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల భద్రత సమావేశం

కాటారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత సమావేశాన్ని కాటారం డీఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు కాటారం పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కాటారం సిఐ ఈ. నాగార్జున రావు, మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు, ఆర్ అండ్ బి, పిఆర్, ఎంపీఓ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, టీజీఎండిసి అధికారులతో రోడ్డు భద్రత విషయంలో సంయుక్తంగా విచారణ చేసి ప్రమాదాల నివారణకు గల చర్యల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లపై లారీల పార్కింగ్ మూలంగా అనేక ప్రమాదాలు తదితర అంశాలపై నెలకొన్నట్లు వారు గుర్తించినట్లు తెలిపారు. వారి వెంట ఎస్సై మ్యాక అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిచెర్లలో రాజ్యాంగ దినోత్సవం

మల్హర్ రావు, నవంబర్ 26, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించడం జరిగింది.ఉత్తమ ఉపాధి వాచారగా ఎండి ఇబ్రహీం,గ్రామపంచాయతీ ఉత్తమ సిబ్బంది గా కాల్వ పోశాలు,ఉపాధి హామీలో వంద రోజులు పూర్తిచేసిన కూలిగా గాదవివేన రాజయ్య ను శాలువాలతో సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్, కారోబార్ ఎండి అజ్మత్ అలీ. మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద యువకునికి సాయం అందించండి

### శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్

కాటారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



కాటారం మండలంలోని శంకరం పల్లి నాయకపు వాడకు చెందిన బీమ్మల రమేష్(వంటి) తీవ్ర అనారోగ్య సమస్య తో చావుతో పోరాడుతూ బాధపడుతున్నాడని శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, గ్రామస్తులు మంగళవారం తెలిపారు. ఇతను100 పడకల హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం జైన్ అయినట్లు తెలిపారు. అక్కడ నుండి పెద్ద హాస్పిటల్ కి వెళ్ళాలి అంటున్నారని, నిరుపేద కుటుంబంలో భీమ్మల రమేష్ తల్లీ దాతల సహాయం కోరుతుందని తెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించగలరని కోరారు. పూర్తి వివరాలకు అశోక్ కుమార్ అంగజాల, మాజీ సర్పంచ్ శంకరంపల్లి, ఫోన్ పే : అంగజాల ఓదెలు పిసి 9502592868,ఫోన్ పే : అంగజాల అశోక్ కుమార్ 9866176294 ద్వారా కానీ లేక నేరుగా కానీ సహకరించాలని కోరారు.

## అఖిల భారత యాదవ సంఘం మహాసభ ధర్మసాగర్

### గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



కాటారం డివిజన్ యాదవ సంఘం అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని ధర్మసాగర్ గ్రామ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు ప్రకటించారు.గౌరవ అధ్యక్షులుగా కల్కి కొమురయ్య కురుమ, అధ్యక్షులుగా సిద్ది శంకరయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా కాటవేన లింగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పర్శవేని రాజయ్య యాదవ్, కోశాధికారిగా సిద్ది మనోజ్ యాదవ్, సహ కార్యదర్శిగా కల్కి సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా గంగుల సతీష్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కాటారం డివిజన్ అడ్ హాక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, గడవేణి దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్ ,ఆత్మకూరు కుమార్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## స్తంభానికి పారిన తీగను తొలగించిన జేఎల్ఎం సురేష్

మహాముత్తారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)

మహాముత్తారం మండల కేంద్రంలోని పోలంపల్లి ఫీడర్ త్రి పేస్ సరఫరా అయ్యే కరెంట్ తీగలకు చిక్కుడు తీగ అల్లుకు పోవడంతో గమనించి అలాంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తగా కరెంట్ సరఫరాకు అంతరాయం రాకుండా తీగను జేఎల్ఎం సురేష్ తమ సిబంది తో తొలగింపజేశారు. ఆయన వెంట సిబ్బంది కట్ల రమేష్, ఉన్నారు.



## మల్హర్‌లో గంజాయి కలవరం

### భారీగా పట్టివేత

### ఏడుగురు నిందితుల అరెస్ట్



మల్హర్ రావు, (ప్రభాతవార్త)

మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొయ్యూరు, కొండంపేట,ఇప్పలపల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులు భారీగా గంజాయి అమ్ముతూ పట్టుబడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. కాటారం సిఐ నాగార్జున రావు, కొయ్యూర్ ఎస్సై నరేష్ కథనం ప్రకారం కొయ్యూరు, కొండం పేట, ఇప్పలపల్లి గ్రామాలలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం అందుకున్న కొయ్యూర్ పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1.54 కేజీల గంజాయిని, ఒక సైకిల్ మోటారును సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు తరలించామని సీఐ తెలిపారు.యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మరియు ఎవరైనా గంజాయి సేవించిన మరియు అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నాగార్జున రావు హెచ్చరించారు.కార్యక్రమం లో కొయ్యుర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబులు హరి, రఘు, సుధాకర్, సాగర్, నరేష్, మురళి, సురేష్ హోంగార్డ్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

### రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు

### సొసైటీ చైర్మన్ ఇప్పమొండయ్య

మల్హర్ రావు, (ప్రభాతవార్త)



మండలం లోని తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దుబ్బపేట, ఆన్సాన్ పల్లి, నాచారం గ్రామలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పి ఎ సి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తుందని ఇట్టి అవకాశాన్ని రైతులు సోదరులు వినియోగించుకోవాలి అని సూచించారు. అదేవిధంగా రైతులు తమ పంటను ప్యాడి క్లీనర్స్ లేదా ఇతర పద్దతుల ద్వారా తూర్పల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయటం జరుగుతుంది అని సూచించారు, డైరెక్టర్ బాణోత్ సర్వ నాయక్ ,తాజా మాజీ సర్పంచ్ జగన్ నాయక్ ,మండల నాయకులు రైతులు, హమాలీలు మరియు పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొయ్యల రాజయ్యను పరామర్శించిన తోట జనార్ధన్

కాటారం, నవంబర్ 26, (ప్రభాతవార్త)



కాటారం గ్రామ పంచాయతీ గారేపల్లిలో కొయ్యల రాజయ్య అనారోగ్యానికి గురి కావడంతో వారి ఇంటికి వెళ్లి కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట తోట బాపు, ఇప్పలపల్లి దేవేందర్, పైడాకుల మహేందర్, మానెం రాజబాబు తదితరులు ఉన్నారు.




## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త) :**

మహోన్నతమైనది భారత రాజ్యాంగం దానిని పరిరక్షించుకుందాం అని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంవిధాన్ దివస్ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. భారత దేశ అభివృద్ధి మన రాజ్యాంగ వినియోగంపై ఆధారపడి ఉంటుందన్నారు. గొప్ప లిఖిత పూర్వక రాజ్యాంగంను అందించిన డాక్టర్ బాబా సాహెబ్ గడిపిన దీక్షా భూమిని గుర్తు చేశారు. ప్రధాన వక్తగా విచ్చేసిన విశ్రాంత న్యాయ శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి.విజయచంద్ర ఇండియన్ కాన్సుట్యూషన్ అండ్ డెమోక్రాటిక్ గవర్నెన్స్ అంశంపై మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామ్యంతోనే రాజకీయ ప్రజాస్వామ్యం సాధ్యం అన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య



బి.సురేష్‌లాల్, డా.బి.రమ, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, బోధన బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందుగా వీసీ మొదటిగేటు వద్ద విద్యార్థుల పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం దూరవిద్యకేంద్రం ప్రాంగణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ప్రతిజ్ఞ

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త) :**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులచే రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞను ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీదేవి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

## ఆర్ట్స్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త) :**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని కళాశాలలోని రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోకెల్లా మన రాజ్యాంగ వ్యవస్థ పటిష్టమైందని, రాజ్యాంగాన్ని రాజ్యాంగం నుంచి వెలువడిన హక్కులు, విలువలను తప్పకుండా పాటించాలని, సామాజిక, ఆర్థిక, రాజకీయ వ్యవస్థలో కూడా రాజ్యాంగ విలువలను సమాజం పరిరక్షించే విధంగా విద్యార్థులు కృషిచేయాలన్నారు. ఐతే విద్యార్థులు తమ హక్కులను సాధించుకొనుటకు



చేసే ప్రయత్నంలో తమతమ విధివిధానాలను తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.సంజీవ్, వైస్ ప్రిన్సిపాల్ డా.పుల్లా రమేష్, డా.శ్రీధర్‌కుమార్, డా.ఆదిరెడ్డి, డా.వీరస్వామి, డా.సదాశివ్, డా.భవిత, డా.భిక్షపతి, పీఆర్వో హరికుమార్, సదానందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త) :**



యూనివర్శిటీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుక ఘనంగా జరుపుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. మధుశ్రీ ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా చి డా.మధుశ్రీ మాట్లాడుతూ రాజ్యాంగం వల్ల 75సంవత్సరాలుగా స్వేచ్ఛ వాయు పులను పీల్చగలుగుతున్నామని, దేశాన్ని మార్గనిర్దేశం చేయడం పరిపాలించడానికి సమగ్రమైన ఫ్రేమ్ వర్క్‌ను అందించే భారత రాజ్యాంగం యొక్కప్రధాన రూపశిల్పిగా డా.బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.కవిత అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మహిళా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి

### -కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 (ప్రభాతవార్త) :**

స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రసాదించిన రాజ్యాంగం యొక్క విలువలను కాపాడవలసిన అవసరం ప్రతీ ఒక్క పౌరుడిపై ఉందని కేయూ ఉపకులపతి కె.ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ న్యాయ కళాశాల, నెహ్రూ యువ కేంద్ర, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని హన్మకొండ సుబేదారిలోని న్యాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ శాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలను ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ సిహెచ్.రమేష్‌బాబు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్పాండే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం యూనివర్శిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, కేయూ ఈసీ మెంబర్ డా.నిమ్మ సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన




సమావేశానికి డిస్ట్రిక్ట్ జడ్జి సిహెచ్.రమేష్ బాబు ఉపన్యసించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు కేయూ వీసీ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల డీన్ ఫాకల్టీ ఆఫ్ లా ప్రొ.ఎం.శ్రీనివాస్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రమేష్‌బాబు, న్యాయ కళాశాల అధ్యాపకులు డా.ఎర్ర ప్రభాకర్, డా.చల్లా శ్రీనివాస్, కె.హరిప్రసాద్, డా.ఎస్.పద్మజ, డా.జి.వేదశ్రీ, డా.టి.సి, సుజాత, డా.ఆర్.లక్ష్మణ్; చంద్రమౌళి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డా.ఆకులపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

## గోపనపల్లిలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పర్వతగిరి, నవంబర్ 26, (ప్రభాతవార్త)**

పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు కావున తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవటానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున, తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు జంగిలి యాకయ్య, మంద కనకయ్య, మంద రవీందర్, రవి, స్వామి, అనిల్, జయప్రద, రజిత, సారమ్మ, నరసమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## హార్టికల్చర్ ప్లాంటేషన్ పనిని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, నవంబర్ 26, (ప్రభాతవార్త)**



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారం గ్రామంలో హార్టికల్చర్ ప్లాంటేషన్ పనిని ప్రారంభించి మామిడి మొక్కలు నాటారు.అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి మైనొద్దీన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం రక్షించుకుంటే దేశాన్ని రక్షించుకున్నట్టే

**పర్వతగిరి, నవంబర్ 26, (ప్రభాతవార్త)**

రాజ్యాంగం రక్షించుకుంటే దేశాన్ని రక్షించుకున్నట్టే అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ అన్నారు.మంగళవారం పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమానంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ మాట్లాడుతూ నేటీ యువత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని రాజ్యాంగాన్ని మనం రక్షించుకున్నట్లయితే దేశాన్ని రక్షించుకుట్టే అని, భారత దేశంలో అనేక సంవత్సరాలుగా మనువాదం రుద్దపడిందని తదనంతరం బ్రిటిష్ వాళ్లు వాళ్ల చట్టాలను ఈ దేశ ప్రజలపై రుద్దారని ప్రస్తుతం మనకు వరం లాగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ ఆబార్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలి.

**శాయంపేట నవంబర్ 26, (ప్రభాతవార్త) :**

ఎఫ్ఏక్యూ నిబ ంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలని హనుమ కొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం శాయంపేట మండలంలోని పెద్దకోడపాక, జోగంపల్లి గ్రామాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ మీటర్ ద్వారా తేమ శాతాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చే ముందు తాలు, చెత్త, రాళ్లు లేకుండా పరిశుభ్రం చేయాలని




సూచించారు.వచ్చే ముందు పరిశీలన చేస్తే తక్షణమే కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు మీకు సూచించిన మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల వద్ద విద్యుత్ సౌకర్యం, మంచినీరు వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే ఓపిఎంఎస్ ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని తెలిపారు. టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు ముందస్తు సమాచారం తెలియచేయాలని ఆదేశించారు. ట్యాగింగ్ చేసిన మిల్లులకు ధాన్యాన్ని సకాలంలో తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఆర్ ఐ రమేష్ ఖన్నా, ఏఈఓ అన్వేష్, నాగరాజు, ట్యాబ్ ఆపరేటర్ లక్కం కరుణాకర్ ,బాబుపాల్గొన్నారు.

## కులగణన డాటా ఎంట్రీని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**పర్వతగిరి, నవంబర్ 26, (ప్రభాతవార్త)**

మండల ప్రత్యేక అధికారి నీరజ మండల ప్రజా పరిషత్ కార్యాలయ మందిరంలో జరుగుతున్న సమగ్ర సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కులగణన డాటా ఎంట్రీని మంగళవారం పరిశీలించారు.డాటా ఎంట్రీ జరుగుతున్న తీరును పరిశీలించి ఆపరేటర్లకు తగు సూచనలు జారీచేసి ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా సకాలంలో డాటా ఎంట్రీని పూర్తి చేయవలిసిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నీరజ, ఎంపిడిఓ మాలోతుశంకర్ నాయక్, ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా అమలు చేస్తాం

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం ప్రత్యేక చోరువా
రానున్న రోజులలో మరో మూడు పథకాలను అమలు చేస్తాం
జనవరి నుండి సన్న బియ్యం పంపిణీ
కోట్లాది రూపాయలతో రోడ్లు భవన నిర్మాణ పనులు.
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి తీరుతామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని జాతీయ రహదారి నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 50 లక్షల రూపాయలతో అంతర్గత సీసీ రోడ్లు, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇచ్చిన హామీలలో కొన్ని పథకాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో రైతు బంధు, రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేయ నున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం కొందరికి నచ్చడం లేదని, పేద మహిళలు ఆర్థికంగా నష్టపోకుండా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ జనవరి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ సైతం ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటికే 18 వేల కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో 10 వేల కోట్ల రూపాయలు కేటాయించి రుణమాఫీ కానీ రైతులకు అందిస్తామని అన్నారు. మహిళా సంఘాల వారు ఆర్థికంగా ఎదగడానికి పలు రకాల వ్యాపారులు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇటీవల కాలంలో 150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని వివరించారు. గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగులకు 53 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, రానున్న రోజులలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకంలో కూలి పనులు చేస్తున్న కూలీలకు సంవత్సరానికి 12 వేలు అందిస్తామని, ప్రతి ఇంట్లో మహిళలు బాగుంటేనే ఇల్లు, గ్రామము, దేశము బాగుంటుందని అన్నారు. రానున్న రోజులలో ఇంచర్ల గ్రామంలో ఐదు కోట్ల రూపాయలతో జిల్లా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తామని, జిల్లా పర్యాటక ప్రాంతంగా పురోగతి చెందుతున్నదని దానికి అను గుణంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని మంత్రి తెలిపారు. భవన, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత తో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని హాజరైన అధికారులతో గ్రామ ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉపాధి హామీ పథకం లో భాగంగా వంద రోజులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శుభ్రంగా ఉంచిన గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, డిప్యూటి కామాండెంట్ ఎన్ పి రజిత, అసిస్టెంట్ కామాండెంట్ చామి నారాయణ, సుబేదార్ మేజర్ మని బాబు, ఎం పి డి ఓ రామకృష్ణ, ఎం పి ఓ రహీం, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘ సభ్యులు, ఉపాధి హామీ లబ్ధిదారులు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రశ్నించే హక్కును ఇచ్చింది

భారత రాజ్యాంగాని కాపాడుకోవాలి
రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,
మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు నవంబర్ 26 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు చొరవ చూపాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రశ్నించే హక్కును రాజ్యాంగం రూపొందించిందని, రాజ్యాంగం లోని ప్రతి విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధస్సు గల వ్యక్తి అని, అనేక కష్ట నష్టాలు పడి భవిష్యత్తు తరాల వారికి ఇబ్బందులు కలగకుండా పలు చట్టాలను రూపొం దించిన మహనీయుడని కొనియాడారు. రాజ్యాంగాన్ని రూపొందించిన ఆ మహనీయుడు పండిత్ జవహర్లాల్, సర్దార్ వల్లభాయ్ పటేల్ తో కలిసి పార్లమెంట్లో ఆమోదింప చేశారని, కొంతమంది వ్యక్తులు రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కినందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటరానితనం నిర్మూలన, ప్రతి ఒక్కరు విద్య నేర్చుకోవాలనే తపనతో ముందు సాగారని, మహనీయులు రూపొందించిన రాజ్యాంగ చట్టాలు అమలు కాని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకే కాకుండా మానవులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు జన్ను రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రజాపాలన కళాయాత్ర

గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాలపై సారథి కళాకారుల ఆటపాట.

**వాజేడు ప్రభాత వార్త** జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి గోల్కొండ బుచ్చన్న బృందం చేత నవంబర్ 19నుండి డిసెంబర్ 7వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రజాపాలన కళాయాత్ర తో ఈరోజు మలుగు జిల్లా వాజేడు మండల కేంద్రం మరియు మురుమూరు, అరుణాచలపురం గ్రామాల్లో సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కళాజాత నిర్వహించారు. సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన మరియు చేయబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ, మాట పాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం అన్ని ప్రాంతాలు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరి ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలనీ అలాగే ప్రజాపాల విజయోత్సవాల్లో కూడా పాల్గొని, పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.






# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

సన్న వరి ధాన్యాన్ని 500 బొనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది
రైతులకు బోనస్ ఇస్తే ప్రతి పక్షాలకు మింగుడు పడటం లేదు
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు
డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క గారు రైతులకు సూచించారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రములో సహకార సంఘం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతు భగుంటేనే ఈ రాష్ట్రం దేశం భాగుంటుంది అని రైతులకు సన్న ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్ 500 రూపాయలు చెల్లించడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ఒక్కటిగా నెరవేరుస్తున్నం అని ప్రజా పాలన అందిస్తున్న మా ప్రభుత్వం పై ప్రతిపక్షాలు విషం కక్కుతూ విమర్శలు చెయ్యడం సబబు కాదని మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బిఆర్ఎస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెప్పిన వాళ్ళ బుద్ధి మారటం లేదని మంత్రి వర్యులు సీతక్క గారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతులు బిఆర్ఎస్ నాయకుల నమ్మద్దూ అని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోథ్ రవి చందర్,సహకార సంఘం భూ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి వైస్ చైర్మన్ మర్రి రాజు తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం పై అవగాహన కార్యక్రమం

బాలల హక్కులు పరిరక్షించాలి
మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శి పోలురాజు



**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :** ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో ఈరోజు గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించ బడింది. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ గారు ముఖ్య అతిథిగా పాల్గొని, కమిటీ సభ్యులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం ద్వారా పిల్లల సంక్షేమం మరియు రక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. పిల్లల సమస్యలను పరిష్కరించడంలో కమిటీ ముఖ్య భూమిక పోషించాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారికి సమస్యలు ఎదురైనప్పుడు, వాటిని వెంటనే తెలియజేయడం ఎంత ముఖ్యమో వివరించారు. సమస్యలపై తగిన సమాచారాన్ని ఫోన్ ద్వారా అందించటం వల్ల పరిష్కార మార్గాలు వేగంగా లభించగలవని ఆయన స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు గ్రామంలో పిల్లల విద్య, ఆరోగ్యం, మరియు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. అలాగే, బాల్య వివాహాలు, శారీరక మరియు మానసిక వేధింపులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి గ్రామం ఈ విధమైన సమావేశాలు మరియు చర్చలను నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

# ఏజెన్సీలో మళ్లీ అన్నల అలజడి

పిఎల్‌జిఎ వారోత్సవాలకు సిద్దమైన మావోయిస్టులు
ఏజెన్సీలో సంచరిస్తున్న యాక్షన్‌టీమ్‌లు
ప్రజలను భాగస్వామ్యులను చేయాలని పిలుపు
ఇన్‌ఫార్మర్‌లపై తుపాకీ గురిపెట్టిన మావోయిస్టులు
ఈ సారి సరిహద్దులు దాటి ఏజెన్సీలోనే వారోత్సవాలు ...?

**తాడ్వాయి, నవంబర్ 26, ప్రభాతవార్త:** ఏజెన్సీలో మళ్లీ అన్నల అలజడి మొదలైంది. ములుగుజిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన వాజేడులో ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టు పార్టీ ఇద్దరిని హతమార్చి నరికి చంపి పొట్టన పెట్టుకున్న విషయం తెలిసిందే. వారం రోజుల్లో ఏజెన్సీ అడవుల్లో యాక్షన్ టీమ్‌లు సంచరించడం పలువురి టార్గెట్‌లను హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, పిఎల్‌జిఎ వారోత్సవాలను నిర్వహించాలని మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయి. ఈ క్రమంలో ఏజెన్సీ అడవులన్నీ శత్రువు దుర్భేజ్యంగా చేసినట్లు సమాచారం. ఇన్‌ఫార్మర్‌ల వల్ల ముప్పు వాటిల్లుతుందని గ్రహించిన మావోయిస్టు పార్టీ ఈ వ్యవహారాన్ని తుడిచి పెట్టాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తుపాకీ గురి పెట్టినట్లు తెలుస్తుంది. తాజా వాజేడు దుర్ఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. పిఎల్‌జిఏ వారోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి జ గన్ పేరున మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. ఇందులో అనేక అంశాలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరును ప్రజలు, ప్రజా స్వామికవాదులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాజ్య హింసను చేయిస్తూ తెర వెనుక నాటకం ఆడుతుందని ధ్వజమెత్తారు. తగిన సమయంలో తగిన విధంగా మూల్యం చెల్లించుకుంటామని హెచ్చరించారు. ఇన్‌ఫార్మర్‌లను వదిలిపెట్టేదిలేదని వాజేడులాగే జరుగుతుందని లేఖలో పేర్కొన్నారు.


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

### ఏజన్సీలో భయం.... భయం :

ఏజెన్సీలో భయం భయం నెలకొంది మావోయిస్టులు ఉన్నట్లుండి ఒక్క సారిగా విరుచుకుపడి పంజా విసిరారు. ఈ సంఘనతో ములుగు జిల్లాలోని పలు మండలాల్లో భయానక వాతావరణం నెలకొంది. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బయటకు వెళ్లాల్సి వస్తుందని రాజకీయనాయకులు వణికిపోతున్నారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులైతే బయటకు చెప్పులేక పోతున్నారు. రాత్రే పగలు... పగలే రాత్రి అన్న చందంగా ఉంది. సరిహద్దు ప్రాంతంలో ఎక్కడో ఛత్తీష్ ఘడ్‌లో అయితే మనకెందుకులే అనుకుంటారు. ములుగు జిల్లాలోనే కాబట్టి భయం నీడలు అలుముకున్నాయి.

### సభలుగా మారిన వారోత్సవాలు

ఈసారి నిర్వహించే పిఎల్‌జిఎ వారోత్సవాలు సభలుగా మారాయి. వారోత్సవాలను ఎలాగైనా అడ్డుకునే దిశగా నివురుగప్పిన నిప్పు వలె పోలీసులు ముందడుగు వేస్తున్నారు. గోదావరి దాటిన యాక్షన్ టీమ్‌లు ఏజెన్సీ అడవుల్లో పిఎల్‌జిఎ వారోత్సవాలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇరు వర్గాలు పట్టుదలతో ఉండటం మూలంగా ఏజెన్సీ అడవుల్లో యుద్ధ వాతావరణం నెలకొంది. డిసెంబర్ మొదటివారంలో ఈ వారోత్సవాలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ విషయాన్ని లేఖ ద్వారా బహిర్గతం చేయడంతో ప్రజలు, వివిధ రాజకీయ నాయకులు, ప్రజలు భయం నీడలో బిక్కుబిక్కుమంటున్నారు.




## కమలాపురం రోడ్డుకు శంకుస్థాపన

ప్రారంభించిన మంత్రి సీతక్క
రూపాయలు 1.36కోట్లతో రోడ్డు పనులు
పది సంవత్సరాల నిరీక్షణకు తెర



**మంగపేట నవంబర్26, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం ఆటో స్టాండ్ నుండి రాంనగర్ రోడ్డు వరకు రూపాయలు 1.36కోట్లతో పనులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి సీతక్క మంగళవారం రోడ్డుకు సంబందించిన పనులకు శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా ఈప్రాంతంలో నివసించే వారు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈరోడ్డు పనులు ప్రారంభించి సగంలోనే ఆపేయడంతో రోడ్డుకు ఇరు వైపుల ఉన్న వాళ్ళు అనేక ఇబ ్బందులు పడ్డారని మంత్రి సీతక్క అన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామస్తుల నిరీక్షణ ఈరోడ్డు పనులు ప్రారంభమైతే ఇబ్బందులు తీరుతుందని వెంటనే పనులు మొదలవుతాయని ఆమె అన్నారు. గత ప్రభుత్వంలో పనులు ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేస్తున్నామని సీతక్క తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ బానోతు రవిచందర్, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు బేవర సత్యనారాయణ, పెద్ది నర్సింహారావు, భగవాన్‌రెడ్డి, మేడిపల్లి వెంకటేశ్వర్లు, సిద్దాబత్తుల జగదీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జంపాల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ద్వారానే ప్రపంచ దేశాల్లో అతిపెద్ద దేశంగా భారతదేశం



భారత రాజ్యాంగం స్పూర్తి దాయకం
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
మంత్రి సీతక్క

**ఏటూర్‌నాగారం, నవంబర్ 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ద్వారానే ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజా స్వామ్యదేశంగా భారతదేశం అవతరించిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్పూర్తి దాయకమని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో రూ. 50 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లకు మరమ్మతు పనులు చేపట్టినట్లు, గతంలో రూ. 50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మానం చేపట్టినట్లు ఆమె తె లిపారు. త్వరలోనే మరో కోటిరూపాయలతో ఏటూర్‌నాగారం టౌన్ పూర్తి స్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులకు టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే లైటింగ్ అందుబాటులోకి రానుందని ఆమె తెలిపారు. రూ. 2700 కోట్లతో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా కమ్యూనిటీ హాల్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, సీసీ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు . రూ. 3 కోట్ల 20 లక్షలతో అంగన్‌వాడీ సెంటర్లను ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వై జంక్షన్ నందు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజకు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి విగ్రహ ప్రతిష్టకు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, మండల అధ్యక్షులు చిటమట రఘు, కాంగ్రెస్ నాయకులు ముక్కెర లాలయ్య, గుడ్ల దేవేందర్, వావిలాల నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నగూడెం లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

.. రాజ్యాంగ దినోత్సవం..

**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 26(ప్రభాతవార్త).** మండలంలోని ప్రజాపాలన విజయోత్సవాలు, రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు మరియు అంగన్వాడి కార్యకర్తలతో ర్యాలీ తీసి రామన్న గూడెం గ్రామం పంచాయతీ కార్యాలయం నందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. అనంతరం ఉపాధి హామీ పథకం క్రింద ప్లాంటేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ రాజమోళి, పంచాయతీ సెక్రెటరీ ఎం జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ గద్దల రఘు, మాజీ ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, కారోబార్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

హలో మాల చలో హైదరాబాద్..
రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఐక్య వేదిక జిల్లా కన్వీనర్..
గంపల శివకుమార్.

**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 26(ప్రభాతవార్త).** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం మాల మహానాడు అధ్యక్షుడు దాసరి తిరుపతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కొమురం భీం జంక్షన్ వద్ద మంగళవారం మాలల సింహా గర్జన పోస్టర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని గోడ పత్రికను ఆవిష్కరించారు. అంబేద్కర్ రచన దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గంపల శివ కుమార్ మాట్లాడుతూ, భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆగస్1 ఇచ్చిన తీర్పును మేము నిరూపిస్తూ డిసెంబర్1 న హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్లో 10 లక్షల మాలలతో సింహ గర్జన సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలోని మాలలపట్ల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడం కోసం మా ఈ ప్రదర్శన చేయబోతున్నామన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలలో ఎవరు లబ్ధి పొందారో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ పక్రియను వెంటనే నిలిపివేయాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు. 2014నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 శాతంనుండి 22 నికి పెంచాలని, జూన్ 2 2014 ఇప్పటివరకు వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగుల కులాల వారిగా బహిర్గతం చేయాలన్నారు. 2014నుండి నేటివరకు గురుకులాల ఓవర్సీస్ విద్యారంగాలలో లబ్ధి పొందిన మాల, మాదిగల, ఉప కులాల వారీగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించ లేదో కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి



నాంది పలకాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై ఏకం కావాలని డిసెంబర్1న జరిగే మాలల సింహ గర్జనను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు, లక్షలాదిగా తరలివచ్చి మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని జాతీయ తెలంగాణ మాల మానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వేల్పుల సమ్మక్క, గోసుకుల్ల రాంబాబు, మాదరి మధు, జిల్లా కో కన్వీనర్ కాళ్ళ రామకృష్ణ, మాదరి రాంబాబు, మాదరి సురేష్, మాదరి రాంబాబు, పేయల రాకేష్, నారా ప్రశాంత్, బోడా శంకర్, రాంబాబు, మాదరి నరేష్, కర్నే బాలరాజు, సూడిది పెద్ద సమ్మయ్య, సూడిది బక్కయ్య, కొమ్మిరె రాములు, మాదరి రమేష్, కుక్కల రాములు, జూపాక నవీన్, సాధనపల్లి జయంతు, పయ్యల అశ్విక్, పేయ్యల రత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి చెందినప్పుడే అంబేద్కర్ కలలు నిజమవుతాయి

ప్రతి ఒక్క విద్యార్థి భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి

ఉపాధి హామీ పనులతో కూలీలు ఆర్థికంగా ఎదగాలి.

చల్వాయిలో అంగన్వాడి భవన శంకుస్థాపన

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

గోవిందరావుపేట ప్రభాతవార్త:

రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే, గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామీణ ఉపాధి పథకం కింద కూలీలు పలు రకాల పనులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గోవిందారావుపేట మండలం చల్వాయి గౌరారం చెరువు పరిధిలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు,75 వా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఆర్ జి ఎస్ పథకంలో కూలీలుగా పనిచేసిన వారిని, గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన కష్టపడి పనిచేసిన వారిని మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని, మనమందరం నేడు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, స్వతంత్ర హక్కులు లభించాయంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు. అందరూ భారత రాజ్యాంగాన్ని చదవాలని భారత రాజ్యాంగంలో పొందపరిచిన ప్రతి ఒక్క ఆర్టికల్ యొక్క సారాన్ని తెలుసుకోవాలని ఆమె అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 2వేల 700 కోట్ల రూపాయలతో రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. 2006 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి గ్రామాలలోని కూలీలకు పనులు కల్పించాలని ఉద్దేశంతో కూలీలకు పనులు కల్పించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారని అన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా విడుదల అవుతున్న నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు, భవన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. 100 రోజుల పనులలో కూలీలు నిర్లక్ష్యం చేయకుండా పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో (సి ఎస్ ఆర్ నిధులు మోరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం తో) 10 కంప్యూటర్ల తో కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. పాఠశాల యందు సీనొప్ప సిస్ గ్రూప్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒకటో తరగతి గది మరియు విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు. సీతక్క విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఒక్క విద్యార్థి భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని సీతక్క అన్నారు. ప్రతి ఒక్క స్వచ్ఛంద సంస్థ పేద విద్యార్థులకు అండగా నిలబడాలని మారుమూల ప్రాంతం అయినా ములుగు ప్రాంతం అభివృద్ధి కోసం నేను ఎంత దూరం అయినా వెళ్తానని స్వచ్ఛంద సంస్థలు ఎప్పుడైనా నా దగ్గరకు రావచ్చునని మా ప్రాంతంలో హాలో గ్రామాన్ని దత్తత తీసుకోవాలని కోరారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని చదువుకున్న ప్రతి ఒక్కరూ చదువురాని వారికి చదువు నేర్పాలని భవిష్యత్తు అంతా మీదేనని ఏడాది విద్యార్థులు అందరూ బాగా చదివి స్టేట్ ఫస్ట్ రావాలని కోరారు. కంప్యూటర్ శిక్షణలో నైపుణ్యం చెందాలని, కంప్యూటర్ శిక్షణ ద్వారా ముందు భవిష్యత్తులో కంప్యూటర్ పై పిల్లలకు అవగాహన ఎక్కువ ఉండడం వలన వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె అన్నారు. అదేవిధంగా చల్వాయి4 అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంగన్వాడి సెంటర్లలో అభ్యసించే పిల్లలకు పోషకాహారాలు వన్డే పోషక ఆహారాలు వంట వండే సమయంలో పరిశుభ్రత పాటించాలని అంగన్వాడి సెంటర్లలో చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగుచూచనలు అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎం పి డి ఓ, జోహార్ రెడ్డి, తహసిల్దార్ సృజన్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్యశాఖ చైర్మన్ పులిగుజ్జు వెంకన్న, జెట్టి సోమయ్య, మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, కంచర్ల కృష్ణ ప్రసాద్, గణపాక సుధాకర్, జెక్కి వికాస్, పొన్నం సాయి, గొంది కిరణ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పరిధిల సాంబయ్య, అనిల్ యాదవ్, పూర్ణ, గ్రామ అధ్యక్షుడు ప్రకాష్, రమేష్, అన్వేష్, పరిధిలో సాంబయ్య, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆయలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు, విద్యార్థి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.





# ఐదవ బెటాలియన్ లో రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



గోవిందరావుపేట ప్రభాతవార్త :

మంగళ వారంగోవిందరావు పేట మండలంలోని బుస్సాపూర్ ఆర్ అండ్ బిరోడ్డు నుండి 5వ బెటాలియన్ వరకు అంచనా విలువ 50 లక్షలతో సి.సి. రోడ్డు నిర్మాణము పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయారని, వారి సూచన మేరకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలనీ, నాణ్యత లోపించకుండ త్వరిత గతిన పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ టి.అలెక్స్, అడిషనల్ కమాండెంట్, ఎన్.పెదబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు అనిల్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి , పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాసులు, రాంప్రసాద్, అన్నయ్య అధికారులు, రెవెన్యూ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు నెలల్లో సుందరీకరణ పనులు పూర్తి చెయ్యాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ప్రభాత వార్త ఎల్కతుర్తి :

మంగళవారం రోజున అంబేద్కర్ కూడలిలో సుందరీ కరణ పనుల నిమిత్తం మంగళవారం రోజున మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఉద్దేశించి మాట్లాడారు అంబేద్కర్ కూడాలో ఉన్న చౌరస్తాను సుందరీ కరణకు గత రెండు నెలల కింద ప్లాన్ చేయగా ఆలస్యం చేయొద్దని రెండు నెలల్లో పక్క ప్లాన్ తో సుందరీకరణ చేయాలని అన్నారు అధికారులు నిర్లక్ష్యం చేయకూడదని కూడా అధికారులను ఉద్దేశించి మాట్లాడారు బస్టాండ్ కూడా లి ని కలియతిరిగి బస్టాండ్ సమీపంలో ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులను కలవకుండా రెండు నెలల్లో రూట్ మ్యాప్ ప్రకారం ఏర్పాటు చేసి సుం దరికరణ పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలోకూడా అధికారి డీవో అజిత్ రెడ్డి అర్డి ఒ రాథోడ్ రమేష్ కూడా అదికారులు ప్లానింగ్ అధికారులు అర్ టీ సీ డి ఎం తో పాటు స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ ఎంపీడీవో విజయ్ కుమార్ అర్ ఐ సదానందం.ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు ఇంద్రసేనా రెడ్డి గోలి రాజేశ్వర్ రావు సంతాజీ గొర్రె మహేందర్ పాక రమేష్ డా: రమేష్ బాబు అంబాల శ్రీకాంత్ శనివారం వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు...

# డా బిఆర్ అబేడ్క ర్ విగ్రహానికి పూలమాలతో సత్కారం ...

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక చరిత్ర కారుడు...

కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు ఇంద్రసేనారెడ్డి

ప్రభాత వార్త ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు రాజ్యాంగం రాసి అమలులోకి వచ్చి75ఏండ్ల వచ్చిన సంధర్బంగా మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీలు అందరు కలిసి పండుగ వాతావరణం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అనీ ఆయన ఒక చరిత్రకారుడని ప్రపంచ దేశాలు ఆయనను కొనియాడుతున్నారని అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి రాజేశ్వరరావు సంతాజి డాక్టర్ రమేష్ బాబు గొర్రె మహేందర్ శనిగరం వెంకటేష్ అంబాల శ్రీకాంత్ కడారి సురేందర్ పాక రమేష్. మొదలగువారు పాల్గొన్నారు...



# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా సత్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...

ప్రభాత వార్త ఎల్కతుర్తి :

మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్ల అవతూ రాజ్యాంగ అవతరణ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘ నాయకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శనిగరపు వెంకటేష్. రమేష్ మురహరి వేణు. గడ్డం ఇస్తారు రేణిగుంట సాంబయ్య కృష్ణకర్ మొదలవారు పాల్గొన్నారు.

# కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం ...

హర్యానా గవర్నర్ చే అవార్డు

ప్రభాత వార్త ఎల్కతుర్తి :



కరీంనగర్ సహకార సంఘ సభ్యులు కు అరుదైన గౌరవం దక్కిందని మండల సొసైటీ బ్యాంకు అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా మీడియాకు వివరిస్తూ. మాజీ మంత్రివర్యులు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారిని మర్యాద పూర్వకంగా కలసి సహకార బ్యాంకులలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు గత 9 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశామని 8సార్లు బ్యాంక్ అవార్డులు వచ్చిన విషయాన్ని గుర్తు చేసినట్లు వారన్నారు బ్యాంకు అధ్యక్షులు కరీంనగర్ కొండూరు రవీందర్ రావు , వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ,దినివీ సత్యనారాయణరావు తో కలిసి సభ్యులం దత్తాత్రేయ కలిసి వివిధ సమస్యలపై మాట్లాడినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి ముప్పాల రాంచందర్ రావు సింగిరెడ్డి స్వామి రెడ్డి నరేష్ రెడ్డి, రవీందర్ గౌడ్ , శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ రమేష్ రెడ్డి కమలాకర్ తిరుపతి రెడ్డి కోటి , సాగర్ గోపాలరావు దితి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

### కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### భారత దేశ విశిష్టత మన రాజ్యాంగమని కొనియాడిన జిల్లా కలెక్టర్




ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్: భావిభారత పౌరులైన విద్యార్థులు మన రాజ్యాంగం గురించి పూర్తిగా తెలుసుకోవడంతో పాటు రాజ్యాంగం మనకు ఇచ్చిన స్వేచ్ఛ స్ఫూర్తితో ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి పెరుగుతుందని ఆమె కొనియాడారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ విజాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన అనంతరం సభను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. . ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్న కలెక్టర్ రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా సైతం చేయాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకత అని పేర్కొంటూ మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు హక్కులు విధుల గురించి చదవడంతో పాటుగా ఆచరించడంపై సైతం దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుందాలని తెలిపారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థుల్లో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్తాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు. కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించు కొని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహి స్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా. బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. రెండు రోజుల పాటూ కొనసాగే ఈ ఎగ్జిబిషన్‌ను వీక్షించాలని ఆయన కోరారు. ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనం అని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠికపై భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శి ంపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠిక లోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# సైన్స్ టీచర్ గా... జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

### విద్యార్థుల భోజనంలో పోషక విలువలు ఉండాలి

### స్కూల్ లోని మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి కలెక్టర్ ప్రావీణ్య



భీమదేవరపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త: ముల్కనూర్ మోడల్ పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పరిశీలించారు. మంగళవారం రోజున ముల్కనూర్ మోడల్ స్కూల్ లోని మరబత్తులు జరుగుతున్న తరగతి గదులను, వరండా పరిశీలించి త్వరగా మరమ్మత్తులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యార్థులను సైన్స్ పాఠ్యాంశంపై ప్రశ్నలు వేసి టీచర్ల వ్యవహరించి విద్యార్థుల సందేహాలను తీర్చారు. విద్యార్థుల తో కలిసి సహపంక్తిమధ్యాహ్న భోజన చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో అన్ని పోషక విలువలు ఉండే విధంగా చూడాలని మండల విద్యాధికారులను ఆదేశించామని అన్నారు. మోడల్ స్కూల్ ప్రాంగణంలోని ఆవరణమంతా పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వాసంతి ఎంపీడీవో వీరేశం ఎమ్మార్వో ప్రవీణ్ జిల్లా మండలాధికారులు పాల్గొన్నారు

# నాటు సారా తయారీ క్రయవిక్రయాలు చేస్తే జైలుకే

### పిడి చట్టం కింద నాటు సారా నేరస్తుల నిర్బంధం

### ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడమే ధ్యేయంగా విస్తృత దాడులు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. అయినప్పటికి కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మరలా నాటు సారా తయారీ, రవాణా, క్రయ విక్రయాలకు పాల్పడుతున్నారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియ అనే వ్యక్తులు తరచుగా నాటు సారా తయారీ తోపాటు రవాణా, అమ్మకం చేస్తూ పట్టుబడినారు. ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేని కారణంగా వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తుల పై పిడి చట్టం ప్రయోగించి వారిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది. ఈ పి.డి చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషి చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెం మురళీధర్ తోపాటు పరకాల సిఐ తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి..



స్టేషన్ల ఎస్సైలు, సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అభినందించారు. నాటు సారా తయారీ అమ్మకాలు చేస్తే కఠిన చర్యలువరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం నాటు సారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయడం జరుగుతుంది బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం, అయినప్పటికిని మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుంది. కాబట్టి ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటు సారా యొక్క నేరాలను విడిచిపెట్టమని వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు హెచ్చరించారు.

# నేడు నీటిసరఫరా బంద్

### దేశాయి పేట ఫిల్టర్ బెడ్ పరిధిలో మరమ్మత్తులు

### ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :

వరంగల్ నగర పరిధి ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ (దేశాయి పేట) పరిధి లో నేడు( బుధవారం) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈ ఈ శ్రీరామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మరమ్మతు పనులతో పాటు లీకేజీలు అరికట్టే పనులు కొనసాగుతున్నందున ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ (దేశాయి పేట) పరిధిలోని ప్రాంతాలలో గల నివాసాలకు ఒక రోజు (నేడు) నీటి సరఫరా ఉండదని నగర ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని ఈ.ఈ కోరారు.

# ప్రతి పౌరుడు కి సామాజిక న్యాయం రాజ్యాంగ గొప్పతనం: మాజీ జెడ్పిటిసి వంగ రవి

భీమదేవరపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త: ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం రాజ్యాంగ గొప్పతనమే: టీసీ నాయకుడు మాజీ జెడ్పిటిసి వంగ రవి అన్నారు. మంగళవారం రోజున తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చె ప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ఎలుకతుర్తి మొదలై భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద టీసీ దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథి మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి భారత రాజ్యాంగాన్ని ప్రశ్నించారని కొనియాడుతూ ప్రతి పౌరుడు దేశంలో స్వేచ్ఛ సమానత సామాజిక న్యాయంతో నివసించడం రాజ్యాంగ గొప్పతనం అని అన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ద్యాగల సారయ్య చె ప్యాల ప్రభాకర్ కొలుగురి రాజు ఊస కోయిల ప్రకాష్ మండల సురేందర్ తూముల సదానందం మాట్ల వెంకటస్వామి గజ్జల రమేష్ ఖండే సుధాకర్ సంజీవ్ చక్రపాణి కుమారస్వామి తాళ్లపల్లి ఐలయ్య ఆశీర్వాదం జగన్ అరవింద్ కొమురయ్య ఉప్పుల కుమారస్వామి బొల్లంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

# స్పీడ్ అందుకున్న కొనుగోలు కేంద్రాలు

### జిల్లాలో ఐదు కోట్ల బోనస్ రైతులకు పంపిణీ

### 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా

### భీమదేవరపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త:

హనుమకొండ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు స్పీడు అందుకున్నాయని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. మంగళవారం రోజున కొత్తపల్లి ఎం సి ఆర్ సి లోని వరి కొనుగోలు కేంద్రం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో 157 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా 120 కొనుగోలు కేంద్రాల్లో 34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. రైతుల ఖాతాల్లోకి 47 కోట్ల రూపాయలు జమ అయ్యాయని జిల్లాలో సన్న రకాల బోనస్ 5 కోట్ల రూపాయలు పంపిణీ చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రంలో సేకరించిన ధాన్యాన్ని జిల్లాలోని 42 రైస్ మిల్లులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పూర్తయ్యేసరికి 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కొనుగోలు



చేస్తామని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏ ఇబ్బందులు కలవకుండా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భీమదేవరపల్లి తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిధి గ్రామాల్లోని సర్వే సమాచారాన్ని డాటా ఎంట్రీ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఎమ్మార్వో ప్రవీణ్ జిల్లా మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# వెయిట్ లిఫ్టింగ్ లో బంగారు పథకం సాధించిన రూబియా

### అభినందించిన మిల్స్ కాలనీ సీఐ..ప్రిన్సిపాల్

### ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్

వరంగల్ శంభునిపేట లోని టీజీ ఎంఆర్జెసి గర్ల్స్ 2 ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ చదువుతున్న రూబియా పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ పోటీలలో అండర్ 19 ఇయర్స్ వెయిట్ లిఫ్టింగ్ 59 కేజీ విభాగంలో పాల్గొని బంగారు పతకాన్ని సాధించ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు గాను మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం.. టీజీ ఎంఆర్జెసి ప్రిన్సిపల్ తాళ్ల నీలిమాదేవి రూబియా ను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వీరి తో పాటు ఆమెను పిఈటి జ్యోతి రెడ్డి, ఉపాధ్యాయ బృందం తోపాటు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.



# భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆధ్వర్యంలో ధూం ధాంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్డీవో గోపిరాం, ఏసీపీలు పార్థసారథి, ఏసీపీ భీమ్‌శర్మలతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ఆరంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆవిర్భవించి 75సంవత్సరాలు పూర్తి చేసుకోవడం మనకు ఎంతో గర్వకారణమన్నారు. ఈరోజు మన అందరికి ఎంతో ప్రత్యేకమైన రోజు అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం 1949, నంబరు 26న భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగ రచనలో డా.బీఆర్.అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. నిజానికి ఆయనే లేకుంటే దేశాన్ని తలచుకుంటేనే భయమేస్తుందన్నారు. దేశంలో సమసమాజం ఏర్పడాలనే లక్ష్యంతో రాజ్యాంగం మనకు కత్తికంటే పదునైన ఓటు హక్కును కల్పించిందన్నారు. ఆ ఓటును ప్రజలు అమ్ముకోకూడదని, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం ఎటువంటిది వివక్ష లేకుండా భావ ప్రకటన స్వేచ్ఛా హక్కు, సౌభ్రాతృత్వ స్వేచ్ఛా హక్కులను అనుసరించాలని, ప్రభుత్వం నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఉపాధిహామీ పథకం, స్వచ్ఛతా హీ సేవలో, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన కళాకారుల బృందాలకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియచేశారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సంబురాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆహ్లాదకర వాతావరణంలో సాగిన కళాయాత్ర ప్రదర్శనలో జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు చక్రాల రఘుబృందం ఆటపాటలు నాటికలతో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పాలనను ఆవిష్కృతం చేశారు. అనంతరం చక్రాల రఘు బృందం సభ్యులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. జిల్లాకు చెందిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పిన్నింటి సత్యం, ప్రజా పాలన విజయోత్సవాలపై రచించి పాడిన పాట సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, మహజళలు, పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే వివరాల నమోదు ప్రక్రియ ఎంతోకీలకం

**- క్వాలిటీ చెక్ మేనేజర్ రవిచంద్ర**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన సర్వే డేటా ఆన్‌లైన్ కంప్యూటరీకరణ కేంద్రాన్ని, డేటా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఉపముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లాకు విచ్చేసిన క్వాలిటీ చెక్ మేనేజర్ రవిచంద్ర పరిశీలించారు. ఈసందర్భంగా సమగ్ర సర్వేలో సేకరించిన వివరాలను ఏవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారో పర్యవేక్షించి సంబంధిత వివరాలపై ఆరాతీశారు. భద్రపరిచిన ఫారాలను తీసుకునే మొదలు నుంచి అందులోని వివరాలను నమోదు చేశాక వాటిని అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. వివరాల నమోదులో ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తీసుకరావాలని సకాలంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు. డేటా ఎంట్రీలోఎటువంటి తప్పులు జరగకుండా సరిచూసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను క్వాలిటీ చెక్ మేనేజర్ రవిచంద్ర జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ పరిశీలనలో క్వాలిటీ చెక్ మేనేజర్ వెంట సంబందిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల సమావేశం

*బచ్చన్నపేట, నవంబరు 26 ప్రభాతవార్త :*



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ మల్లికార్జున్ మాట్లాడారు. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి మండలపరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు హాజరయ్యారు.

## నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడేదే లేదు

**-ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*పాలకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కొరకు రూ.12లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో మల్లంపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, వల్మిడి గ్రామంలో అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, తనపై ఎవరూ ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్‌మోడల్‌గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. గ్రామ ప్రజలతో గ్రామంలో ప్రకటించిన ఎమ్మెల్యే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గ్రామస్తులు తమ దృష్టికి తీసుకవచ్చిన సమస్యలను త్వరలో హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమవంతు కృషిచేస్తానని తెలిపారు. గ్రామాలు సమస్యలు తమ దృష్టికి తీసుకరావాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈ రామలింగచారి, డీపీఆర్వో వసంత, ఎంపీడీవో రాములు, ఏపీవో మంజుల, మార్కెట్ చైర్మన్ లావడ్య మంజుల భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**జనగామ వార్త**



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విశిష్ట స్థానం కలిగి ఉందని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో దళిత బహుజన విలేకరుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగం పుస్తకానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ నిరంతర కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మన్సూరి, డీపీఆర్వో పల్లవి, అదనపు పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :*

జీవితంలో చాలా అవకాశాలు వస్తూ ఉంటాయని ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాన్యాయ సేవాధికారి సంస్థకార్యదర్శి సీనియర్‌సివిల్‌జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం రాజ్యాంగం ఆమోదించబడి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా న్యాయ సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల జనగామ లో జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి జిల్లాన్యాయ సేవాధికారి సంస్థకార్యదర్శి సీనియర్‌సివిల్‌జడ్జి సి.విక్రమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశలో 25సంవత్సరాలు ఇష్టమున్న పని కాకుండా అవసరం ఉన్న పనిచేస్తూ 75సంవత్సరాలు ఇష్టం ఉన్నట్లుగా జీవితాన్ని గడపాలని విద్యార్థులకు బోధించారు. ఏదైనా సాధించాలంటే మనల్ని మనం నమ్మాలని, పక్కవారిని నమ్మితే విజయం సాధించలేమని తెలిపారు. జీవితంలో ఒక్కసారి ఓడిపోతే అయిపోదని జీవితంలో చాలా అవకాశాలు వస్తూ ఉంటాయని ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని వారి స్వీయానుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ దేశం ప్రపంచంలో సగర్వంగా తలెత్తుకొని నిలబడిందంటే దానికి కారణం ఈ దేశ రాజ్యాంగం అని, ఈ దేశంలో పేదవాడు, ధనికుడు అనే తేడా లేకుండా అందరికి సమానమైన హక్కు, మాట్లాడే హక్కు ఇలా అనేక హక్కులను కల్పించి ఈ రాజ్యాంగం 140కోట్ల మందని రక్షిస్తుందని తెలిపారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా భవిష్యత్‌లో ఈ రాజ్యాంగాన్ని రక్షించాల్సినటువంటి బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జనగామ డిస్ట్రిక్ట్ మంచాల రవీందర్, సభ్యులు శ్రీహరి, జోష్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు, ఉపాధ్యాయులు పి.రతన్‌సింగ్, ఎ.సరోజన, ఎల్.రాములు, రాజయ్య, ఉపేందర్, స్వరూప, స్వాతి, హెచ్‌డబ్ల్యు హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రపంచ దేశాల్లో మన భారతదేశపు రాజ్యాంగం అత్యంత పెద్దదనీ గొప్ప ప్రజాస్వామిక దేశమని,దీనిని సమర్థవంతంగా నిర్వహించుకున్నప్పుడు ఉత్తమమైన పాలన అందరికీ అందుతుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు.లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయులందరికీ సమాన హక్కులు,స్వేచ్ఛ కల్పించేందుకు మన పెద్దలు రూపొందించిన రక్షణ కవచమే ఈ రాజ్యాంగమన్నారు.సరిగ్గా ఇదే రోజున దీనికి ఆమోదం లభించింది అన్నారు.భారత ప్రధాని మోడీ 2015లో అంబేద్కర్ 125వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవాన్ని జరపడానికి నిశ్చయించారన్నారు.అప్పటినుండి ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమలో ఎండి రియాజుద్దీన్, వేణు కుమార్, క్రాంతి కుమార్, అనిల్, సతీష్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...:** నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని 2015 నుండి భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవాంగా జరుపుకుంటున్నామని ప్రపంచంలో భారత రాజ్యాంగము అతి పెద్ద లిఖిత రాజ్యాంగమని దీని ద్వారా ప్రజలకు అనేక రక్షణలు కల్పించబడ్డాయని ముఖ్యంగా రాజ్యాంగ ఆధిక్యత ప్రజాస్వామ్యం,సమాఖ్య విధానం, లౌకిక విధానం, సమన్యాయం, సార్వభౌమాధికార లాంటి మౌలిక లక్షణాలను కలిగి నేటికీ ఆచరణాత్మకంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డా.కే సత్యనారాయణ, బి.సత్యనారాయణ, డా.ఎం.సోమయ్య, ఎంఎం.కే.రహీముద్దీన్, డా.గాయత్రి, భద్రు, రుద్రాణి, గణేష్, పూర్ణచందర్, రజిత, వీరన్న, రమేష్,మాధవి, గ్లోరీ, భార్గవి, రాకేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...:** మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు ఏ.ఉదయ్ కుమార్ హంస రామకృష్ణ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ హెచ్ఎం ఎస్.సునీత అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని గురించి దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేయించారు.రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు.రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు.వివిధ రకాల పోటీలు నిర్వహించారు.రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్‌ల కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీతతో పాటు సీనియర్ ఉపాధ్యాయులైన రాగి శశిధర్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు. అలాగే స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజల

నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో మంగళవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు వ్యవస్థాపక చైర్మన్ సేవరత్న అవార్డు గ్రహీత కీర్తిశేషులు శింగిరికొండ రామాంజనేయులు గుప్తా ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానం దాతలుగా స్వామి శెట్టి శ్రీదేవి ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ నర్సంపేట డైరెక్టర్‌ల మనవరాలు మోక్షిత జన్మదినం రోజు సందర్భంగా పబ్బా పుష్పలీల సుదర్శన్, శింగిరికొండ రమాదేవి రవీందర్‌ల మనువడు సమర్థకృష్ణ జన్మదిన సందర్భంగా మామిడాల సంపూర్ణ రమేష్‌ల కుమారుడు అశ్వత్ జన్మదిన సందర్భంగా కొణతం అరుణ శ్రీనివాస్ రెడ్డి కానాపురం హైదరాబాద్ నల్ల పద్మ కమలాకర్‌రెడ్డిలా కుమార్తె ప్రవళిక జన్మదిన సందర్భంగా ఆలయంలో అర్చకులు తివారి పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోషతో పడిమెట్లపై జ్యోతులు వెలిగిస్తూ మాలధార స్వాములుకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహాఅన్నదానం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు సైఫా సురేష్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారపు చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, పిన్నా రామనాథం, బండారుపల్లిచెంచారావు, పబ్బా శివ, ఆకుల ప్రభాకర్, బీరం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం కుటుంబానికి మిత్రులు చేయూత

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అగ్ని ప్రమాద కుటుంబానికి మిత్రులు చేయూతనందించారు.ఇటీవలే గ్రామానికి చెందిన పోతారు మహేష్‌కు చెందిన టెంట్‌హౌస్‌తో పాటు ఒక భవనం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా ఖాళీ సుమారు 20లక్షల నష్టం జరిగిన విషయం తెలిసిందే.ఈ మేరకు మహేష్ కుటుంబాన్ని వారి మిత్రబృందం పరామర్శించి విచారం వ్యక్తం చేశారు.తమ వంతు సహాయంగా మిత్రులు వారి కుటుంబానికి రూ.43,500 ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. రాజు, శ్రవణ్ కుమార్, రవికాంత్, గిరిబాబు, కర్ణాకర్, సంపత్, మహేందర్, రాజు, అనిల్, రమేష్ తదితరులున్నారు.

# హమాలీ కార్మికుల కూలీరెట్లను పెంచాలి

**-ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం**

నర్సంపేట, నవంబర్ 16, ప్రభాతవార్త

హమాలీ కార్మికుల కూలీరెట్లను పెంచాలని ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు.వివిధ రంగాలలో పనిచేసుచున్న హమాలీ మరియు తదితర కార్మికుల కూలీరెట్ల ఒప్పందం ఈనెల 21వ తేదీతో ముగుస్తున్నందున పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా హమాలీల మరియు తదితర కార్మికుల కూలీరెట్లను ప్రస్తుతం ఇస్తున్న రేట్లపైన 50శాతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్‌టియు న్యూ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని సంఘం కార్యాలయంలో మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన ఏఐఎఫ్‌టియు న్యూ అనుబంధం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం మాట్లాడుతూ వివిధ రంగాలైన రైస్,కాటన్,జిన్నింగ్ మిల్స్,వ్యవసాయ మార్కెట్,కూరగాయల మార్కెట్, కోల్డ్ స్టోరేజీలు,గోదాములు,ఐరన్ షాప్స్,కిరాణా షాప్స్,పెట్రోల్ బంకులు, భవన కార్మికులు,టెక్స్టైల్స్ ఫ్లై యాష్ బ్రిక్స్ కార్మికులు,ఇటుక బట్టి కార్మికులు మున్సిపల్ కార్మికులు తదితర రంగాలలో ఇండస్ట్రీలలో పనిచేయుచున్న హమాలీ కార్మికులు తదితర కార్మికులు తమ కూలీ రేట్లు మరియు వేతనాల పెంపు విషయంలో గత రెండు సంవత్సరముల క్రితం చేసుకున్న ఒప్పందం డిసెంబర్ 21వ తేదీన ముగుస్తున్నందున పెరిగిన నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం ఇస్తున్న కూలీరేట్లపైన వేతనాలపైన 50శాతం పెంచాలని డిమాండ్ చేశారు. మిల్ అండ్ హామాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కారదర్శి రుద్రారపు ఎల్లన్న, జిల్లా నాయకులు రొట్టె శ్రీను, చందర్, బొల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, పోషాలు,లింగన్న, లక్ష్మన్న, మెరుగు జనార్ధన్, బొల్లె రమేష్, గాదం రవి, బాస రాజేందర్, కొలిపాక మొగిలి, ఈర్ల రాజు, రవి, చిరంజీవి, గణేష్, రవి, వీరన్న, రాజు, మొగిలి, రాములు, దేవేందర్, సాంబయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.




# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ఖాదర్‌పేటలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

చెన్నారావుపేట,నవంబర్ 26, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారులు డాక్టర్.జె.మంజిలాల్, బి.రాధికలు హాజరయ్యారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదుడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా పశు వైద్యశాలల్లో గోపాల మిత్రులు వద్ద సార్టెడ్ సెమన్ అందుబాటులో ఉన్నదని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గోపాలమిత్ర సూపర్వైజర్ ఎండి జహంగీర్, గోపాలమిత్రులు బి.లక్ష్మినారాయణ, కె.ప్రసాద్, ఏ.రమేష్, బి.మధుకర్, సిహెచ్.ప్రసాద్, ఎండి అక్బర్, ఎల్.యాకుబ్ పాషా, పాడి రైతులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనకు తరళిన సిద్దార్థ విద్యార్థులు

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యార్థులు, విద్య, వైజ్ఞానిక సదస్సుకు తరళివెళ్లారు. జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ వేడుకలు నర్సంపేట మహేశ్వరంలోని శివాని హైస్కూల్‌లో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురుకులం విద్యార్థులు తాము రూపొందించిన ఎగ్జిబీట్స్‌తో సైన్స్ ఫేయిర్‌కు తరళివెళ్లారు. వారందరికి ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు పలు సలహాలు సూచనలు అందించారు.

# పూలమొక్కకు 'పైపు' ప్రాణం

చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త



మను షులు, జంతువులు, వృక్షాలతో పాటు ఇతర జీవులన్ని నేల, నీటిపైనే ఆధారపడి మనుగడ సాదిస్తుంటాయి. అలాంటిది ఓ పూలమొక్క వీటికి బిన్నంగా ప్లాస్టిక్ పైపే ఆధారంగా చేసుకొని ఏపుగా పెరుగుతున్న దృశ్యం మండలంలోని జల్లి గ్రామంలో కనిపిస్తుంది. గ్రామంలోని సంగెం కొమ్మాలు ఇంటి బాత్రూం సెప్టెక్ ట్యాంక్‌కు ఉన్నటువంటి ప్లాస్టిక్ పైప్ పై భాగంలో వెలిసిన మొక్క పూలతో ఎంతో అందరంగా కనిపిస్తుంది. ఎలాంటి ఆధారం లేకున్నా కేవలం ఆ పైపుతోనే క్రమేణా ఎదుగుతుంది. ఏదే పిట్ట వేసిన రెట్టలో వచ్చిన గింజ మొక్కగా మారి ఇలా పూలతో అందంగా కనిపిస్తుండటంతో పలువురు చూస్తూ ఔరా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# దేశంలోని ప్రతి వ్యవస్థ రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి

**-రాజ్యాంగ రూప కల్పనలో అంబేద్కర్ కృషి అనిర్వచనం**
**-సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి**




ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేసిన తరువాత మన దేశాన్ని నడిపించడానికి అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడం జరిగిందని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం జరిగింది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ పందొమ్మిది ప్రకారం ప్రాథమిక హక్కులు కల్పించబడినాయని అన్నారు. ఆర్టికల్ పదిహేడు ప్రకారం అంటరానితనం నిర్మూలన చేయడం జరిగిందని, అంతకు పూర్వం చాలా దుర్భర పరిస్థితులు ఉండేవని జడ్జి పేర్కొన్నారు. ఆర్టికల్ పద్నాలుగు ప్రకారం చట్టం ముందు అందరూ సమానం అనే హక్కును పొందడం జరిగిందని అన్నారు. చదువు అనేది మనిషిని విజ్ఞాన వంతుడిగా తయారు చేస్తుందని, చదువు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని గుర్తు చేశారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, అధ్యాపకులు శ్రీనివాస్, రాగోత్తం రెడ్డి, న్యాయవాది సంధ్య మరియు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కంపెనీ స్థాయి పోటీలను ప్రారంభించిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, నవంబర్26, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంపెనీ లెవల్ క్యారమ్, చెస్ క్రీడా పోటీలను జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆటలో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆడాలని తెలిపారు. క్రీడల వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా తయారయ్యే అవకాశం ఉండగలుగుతుతమని జీఎం పేర్కొన్నారు. మంచి ఆటను ప్రదర్శించి కంపెనీ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి కోలిండియా పోటీలలో బంగారు పతకాలను సాధించాలని కోరారు. డివైపీఎం గుండు రాజు, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావన్‌కుమార్, స్పోర్ట్స్ మేనేజర్ శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులుఏ ఎం రమేష్, పసునూటి రాజేందర్, సెంట్రల్ కమిటీ మెంబర్ పి శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కో ఆర్డినేటర్ వై తిరుమల్, కెప్టెన్ పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో జరిగిన రాజ్యాంగ దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సమావేశం జరిగింది. రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాలను అనుసరించి రాజ్యాంగ ఉపోద్ఘాతం పఠనం చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల హాజరయ్యారు. పరిపాలనాధికారి అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్, లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ప్రియాంక, అన్ని కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

## వేగంగా,సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరపాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ధాన్యం కొనుగోలు వేగంగా, సమర్ధంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలం అప్పయ్యపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును తనిఖీ చేస్తూ, ట్యాబ్ ఎంట్రీలలో ఆలస్యం జరుగకుండా వేగంగా చేయాలని ఆదేశించారు. మిల్లింగ్ ఎంట్రీలు కూడా సకాలంలో చేయడం వల్ల రైతులకు డబ్బులు వేగంగా చెల్లించడానికి వీలుపడుతుందని తెలిపారు. సకాలంలో చెల్లింపు చేయడంతో రైతుల అవసరాలకు డబ్బు ఉపయోగపడుతుందని ఇది ఆయన పేర్కొన్నారు. వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున మరింత సన్నద్ధతో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, పిఏసిఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, సీఈఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో దివ్యాంగుల్లో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



క్రీడల ద్వారా దివ్యాంగులలో ఉన్న ఆత్మవిశ్వాసం, సామర్ధ్యాలను వెలికి తీయడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా మహిళా, శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహోత్సవ పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించిరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని దివ్యాంగుల అద్భుత ప్రతిభను అభినందించారు. శరీరం సహకరించకపోయినా ఎందులోను తాము తక్కువ కాదని దివ్యాంగుల్లో ఆటల్లో పాల్గొని నిరూపించారని అభినందించారు. వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న దివ్యాంగులు తమ ప్రతిభను ప్రదర్శించి, విజేతలుగా నిలిచిన వారికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సన్మానాలు, బహుమతులు అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం దివ్యాంగులతో ఫోటోలు దిగి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మహిళా శిశు వయోవృద్దులు, దివ్యాంగుల సంక్షేమ అధికారి చిన్నయ్య ఎన్జీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసిన అధికారులు

భూపాలపల్లి, నవంబర్26, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తమకు కేటాయించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. అందరూ క్రమశిక్షణతో పనిచేస్తూ కంపనీ నిభందనల ప్రకారం నడుచుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు జోతి, రవికుమార్, సురేఖ, దయాకర్, పోషమల్లు, ప్రదీప్, గుండు రాజు, క్రాంతికుమార్, యూనియన్ నాయకులు ఎం రమేష్, పి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని అధ్యాయనం చేయాలి

**చిట్యాల తహశీల్దార్ హేమ**

చిట్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరూ భారత రాజ్యాంగాన్ని అధ్యాయనం చెయ్యాలని నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ హేమ అన్నారు. మంగళవారం చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్బంగా కేక్ కట్ చేశారు. అనంతరం తహశీల్దార్ హేమ, ఎంపీడీఓ జయశ్రీ, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి, వెలుగు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ఎస్సై ఖాన్ మాట్లాడుతూ.. మనకు 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య వచ్చిన తరువాత డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు రచించి 26 నవంబర్ 1949న ఆమోదించి ఒదని అన్నారు. నేటి యువత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ కి శాలువాతో సన్మానం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దబ్బెట రమేష్, ఎబిఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, అంబేద్కర్ వాదులు కట్కూరి మొగిలి, పుల్ల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం

**-రాజ్యాంగం ఆధారంగానే దేశం ఫరిడవిల్లుతుంది**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త:*



ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని, భారత రాజ్యాంగం ఆధారంగానే దేశం ఫరిడవిల్లుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్చడం కోసం రాజ్యాంగాన్ని ఉపయోగించుకుంటున్నారన్నారు. గతంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగంలో సవరణలు చేసుకున్నామన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించుకోవడం కోసం మౌలిక జీవన విలువలను ముందుకు తీసుకెళ్లేందుకు రాజ్యాంగం మార్గం చూపుతుందన్నారు. అశోకచక్రమంలో సత్యమేవ జయతే నినాదంలో త్రివర్ణ పతాకంలోని విలువలను అమలు చేసేలా భావితరాలకు చాటిచెప్పేలా అందరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## చలి దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్26,ప్రభాతవార్త:*



శీతాకాలం సందర్భంగా రోజురోజుకు పెరుగుతున్న చలి తీవ్రత దృష్ట్యా పిల్లలు, వృద్ధులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక హన్మంతునిగడ్డ, గోగుల మల్లయ్య బజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంటి పిల్లలకు, వృద్ధులు స్వటర్లు ధరించేలా చూడాలన్నారు. అదేవిధంగా నిమోనియా సంబందించిన వారికి గది వెచ్చగా ఉండేలా చూడాలని చలి ఎక్కువగా ఉన్నందున ఉదయం, రాత్రి వేళలో ఎక్కువగా బయటకు వెళ్లకుండా చూడాలని అన్నారు. అలాగే గోగుల మల్లయ్య బజార్‌లో డ్రైడేను పరిశీలించి దోమల లార్వాలను గుర్తించి బ్లీచింగ్ వేయించినట్లు తెలిపారు. అంగాన్వాడి సెంటర్‌లో పిల్లలను పరిక్షించి వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో స్ప్రే చేయించాలని వార్డు కౌన్సిలర్ గోగుల అనురాధను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్‌హెచ్‌పి దీపిక, ఏఎన్ఎం అరుణ, ఆశాలు కళ్యాణి, రమ్య, అంగన్వాడి టీచర్ అంజలి, ఆయా యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి

**-అమలు చేయకపోతే సమ్మె సైరన్ మోగిస్తాం**

**-టిఎస్‌ఎస్‌యుఎస్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న**

*మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త:*



గత 18సంవత్సరాలుగా విద్యాశాఖలో చాలీచాలని వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నా ప్రభుత్వాలు తమకు న్యాయం చేయడం లేదని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహంకాళి వీరన్న అన్నారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం 23రోజులు ధర్నాలు చేయగా అప్పటి కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధర్నా శిబిరానికి చేరుకొని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని ప్రభుత్వం అధికారంలోకి రాగానే హామీలు అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపించారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, ప్రతి ఉద్యోగికి రూ.10లక్షల జీవిత భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవీ విరమణ కింద రూ.25లక్షలు అందజేయాలని కోరారు. లేనియెడల రాబోయే 15రోజుల్లో మాకు ప్రభుత్వం నుండి సానుకూలమైన నిర్ణయం రాకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబులాల్, బిక్షపతి, ప్రభాకర్, కెజిబివి అటెండెంట్లు విమల, సతీష్, రవీందర్, డిఈవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో ఘనసన్మానం

*గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:*



అంబేద్కర్ సంఘం ఆద్వర్యంలో మేజర్ పంచాయితీ కార్యదర్శి అజ్మీర కిషన్‌నాయక్, పంచాయితీ బిల్‌కలెక్టర్ పిడమర్తి దాసు,లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ధినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం సభ్యులు పంచాయితీ కార్యదర్శి అజ్మీర కిషన్‌నాయక్, బిల్‌కలెక్టర్ పిడమర్తి దాసు,లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌కు అన్ని విధాల సహాయ, సహకారాలను అందించారన్నారు. అందుకు గాను సంఘం ఆద్వర్యంలో సన్మానం చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,నవంబర్26,ప్రభాతవార్త:*


కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం 60లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి రూ.5లక్షలు, కొత్తపేట ఐదు లక్షలు, బాలాజీపేట ఐదు లక్షలు, కొత్తగూడెం ఐదు లక్షలు, కంబాలపల్లి ఆరు లక్షలు, చర్లపల్లి నాలుగు లక్షలు, వెంకటాపురం 5లక్షలు, కస్తూరి నగరం ఐదు లక్షలు, 5లక్షలతో ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు సీసీరోడ్డు నిర్మాణంకు 15లక్షలు, మొత్తంగా 60లక్షల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యంలో బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలు ఎవరు నమ్మవద్దని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు తోడ్పడుతామన్నారు. అనంతరం చెన్నంగుల గడ్డ గ్రామం, వినోభనగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయ, ఎంపిడివో విజయలక్ష్మి, పిఆర్‌డి ఈ వాసు, ఏఈ అనిల్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శైలజ, సుధాకర్‌రెడ్డి, వీరబోయిన సంపత్, కవిత, చంద్రారెడ్డి, వెంకటపతి, నర్సయ్య, సోమేష్, వెంకటేశ్వర్లు, రమణమ్మ, భాష తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కుల పరిరక్షణకోసం పోరాడాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,నవంబర్26,ప్రభాతవార్త:*



రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. భారత రాజ్యాంగం 75వ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75సంవత్సరాలు అవుతున్నా నేటికి పీడిత శ్రామిక ఆదివాసులు, గిరిజనులు, దళితులు, మహిళలపై అత్యాచారాలు, దౌర్జన్యాలు, దోపిడి, అసమానతలు పెరిగిపోయాయని ప్రత్యేక చట్టాలు హక్కుల రిజర్వేషన్ ఉన్న చట్టాలను పాలకులు అమలు చేయకపోవడం స్వతంత్ర్య ఫలాలు ఇంకా అందని ద్రాక్షలాగానే మిగిలాయన్నారు. అన్ని వర్గాలకు ఒకే ఓటు ఒకే విలువ సమాన హక్కులు ఉన్న ప్రపంచీకరణ, ప్రవేటీకరణ కార్పొరేట్, భూస్వాములకు అండగా పాలకులు పావులు కదుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య మోహన్, దుడ్డెల రామ్మూర్తి, న్యాయవాదులు సూర్నపాక హరిబాబు, లక్ష్మణ్, సతీష్, సురేష్, రమేష్, శ్రీనివాస్, హుస్సేన్‌నాయక్, లక్ష్మణ్, వీరస్వామి, రవీందర్, రమేష్, భద్రయ్య, వెంకన్న, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధి ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

*గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:*



గిరిజన గ్రామాలు, తండాలు అన్నిరంగాల్లో అభివృద్దిని సాధించాలంటే ఇందిరమన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో మండల పరిధి బిఆర్ఎన్ తండాలో నిర్మించతల పెట్టిన సిసిరోడ్ల నిర్మాణానికి మంగళవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, మాజీ జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మాజీ ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, మండల అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎన్నికల హామీ పథకాలను అమలు చేయడానికి కట్టుబడి ఉందని, దేశానికి పట్టుకొమ్మలుగా నిలిచే గ్రామాల అభివృద్దియే లక్ష్యంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుంటు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. మండల అధికారులు ఎంపిడిఓ మంగమ్మ, డిప్యూటి తహశీల్దార్ సుధాకర్‌నాయక్, డిఈ వాసు, నాయకులు బాణోత్ రవి, భూక్య నాగేశ్వరరావు, బాణోత్ సురేష్, మాజీ సర్పంచులు బాణోత్ ప్రవళిక, జాటోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

## మహిళల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,నవంబర్26,ప్రభాతవార్త:*



రాష్ట్రంలో మహిళల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థిరత్వం, జీవితోన్నతికి క్యాంటిన్ ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే డా.మురళినాయక్

నెల్లికుదురు, నవంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని హేమ్లా తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం,రత్తిరాంతండాలో అంగన్‌వాడీ భవనం మంజూరికాగ పనులను ప్రారంభిస్తు,త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయా తండాల్లో నిర్వహించిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీఠ వేసి అనేక సంక్షేమాలను అమలు చేసిందన్నారు.ఎన్‌అర్‌ఈజిఎస్ నిధుల నుండి మండలంలో హేమ్లాతండాలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ భవనం,



రత్తిరాంతండాలో రూ.12లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణనకు శంకుస్దాపన చేశారు, నిర్మాణాలకు నిధులు మంజూరికాగ,రెండు నెలల్లో త్వరతిగతిన పూర్తి చేసి,సంబందిత గుత్తెదారు బిల్లులను తీసుకొవచ్చునన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం రైతులు పండించిన చివరిగింజవరకు మద్దతు ధరతోపాటు బొనస్‌తో కలిపి రూ.2820కి క్వింటా చొప్పున కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులకు అమ్మి మోసపొవద్దన్నారు .డిసెంబర్‌లోపు రైతులకు రుణమాఫీ,రైతు భందు కూడ అందచేస్తుందని ,రైతుల కండ్లలో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రత్తిరాంతండాలో రాజ్యంగ ధినోత్సవంను పురష్కరించుకుని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిడిఓ బాలరాజు,డిఈ రాజశేఖర్, గ్రామప్రత్యేక అధికారి యాస్మీన్,ఎంపిఓ పద్మ, సిడిపిఓ మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షలు సత్యపాల్‌రెడ్డి,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్లు యాకసాయిలు,బాస్కర్,నరేందర్,మల్లేషం,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,జిలుకర యాలాద్రీ,గంగిడి ఎల్లారెడ్డితోపాటు అయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నియోజక వర్గాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దుతా : ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే

నర్సింహులపేట,నవంబర్ 26, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజక వర్గాన్ని అదర్శవంతగా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విఫ్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రామచంద్రనాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని వంతడుపల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్దాపన చేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రూ.44.85లక్షల వ్యయంతో నిర్మించిన నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ది,సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను దశలవారిగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు,పిఏసిఎస్ చైర్మెన్ సంపెట రాము,తహశీల్దార్ నాగరాజు,ఎంపిఓ కిన్నెర యాకయ్య,మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,జిల్లా కార్యదర్శి లింగారెడ్డి,మండల అద్యక్షులు జినుకల రమేష్,పిఏసిఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజినీకాంత్,ఎస్టీసెల్ మండల అద్యక్షులు దస్రునాయక్,గ్రామశాఖ అద్యక్షులు రామకృష్ణలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సధ్వీనియోగం చేసుకోవాలి

### ఆడిటర్ ఆనంద్‌బాబు

నెల్లికుదురు, నవంబర్ 26, ప్రభాతవార్త



రైతులు దళారులు చేతిలో నష్టపోకుండా,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వీనియోగం చేసుకోవాలని కొనుగోలు కేంద్రాల ఆడిటర్ ఆనంద్‌బాబు రైతులకు సూచించారు.జిల్లా సహాకార అధికారి ఎన్ వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జిలాల్లో 158 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా,మంగళవారం మండల కేంద్రం నెల్లికుదురులోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం,కాంటాలు పెట్టి,మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలతోపాటు కొనుగోలు కేంద్రం రికార్డుల తనిఖీ చేస్తు,పలు విషయాలను సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ధాన్యం కొనుగోలు ప్రభుత్వం రైతులను ఆర్దికంగా బలోపేతం చేయడానికి సన్నాలకు బోనస్ రూ.5వందలతోపాటు మద్దతు ధర రూ.2320తో 48గంటల్లో రైతుల ఖాతాల్లో సంబందిత ధాన్యం డబ్బులను జమచేస్తున్నందున రైతులు దళారులకు విక్రయించి ఆర్దికంగా నష్టపోకుండా ఉండాలని,ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఆర్దికంగా బలోపేతం కావాలని సూచించారు.నెల్లికుదురు కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం మ్యాచర్ వచ్చిన వెంటనే కాంటాలు పెట్టడంతోపాటు వెంటవెంటనే మిల్లులకు తరలిస్తూ రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహాణ చేస్తుందున నిర్వహాకులను అభినందిస్తున్నట్లు తెలిపారు. నెల్లికుదురు పిఏసిఎస్ చైర్మెన్ కాసం లక్ష్మారెడ్డి,సిఈఓ బందారపు యాదగిరి,కేంద్రం నిర్వహాకులు పులి రాజులతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం

నెల్లికుదురు, నవంబర్ 26, ప్రభాతవార్త



నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవంను పురష్కరించుకుని మండలంలోని వావిలాల ఎంపియుపిఎస్ పాఠశాలలో ఎచ్ఎం కురుణాకర్ నేతృత్వంలో మంగళవారం విద్యార్దులచే ప్రతిజ్ఞ నిర్వహించి,రాజ్యాంగ దినొత్సవంపై విద్యార్దులకు అవగాహాణ కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయురాల్లు రజిని,కస్వాల్‌బేగం ఉపాద్యాయులు సంతోష్, అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి,విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటకు కేటీఆర్ రావడం సిగ్గుచేటు

చిన్నగూడూరు,నవంబర్26,ప్రభాతవార్త

లగచర్లలో జరిగిన ఘటనకు మానుకోటలో కేటీఆర్ ధర్నా నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజనులను పట్టించుకోకుండా గాలికి ఒదిలేసి ఇప్పుడు గిరిజనుల కోసం ధర్నాలకు దిగడం ఎంటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానానిను బిఆర్ఎస్ నాయకులు కొల్లగొట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆవుల బిక్షం, పట్ల రవికిరణ్, జీవన్, రమేష్, యాకన్న, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన ఎంపిడివో

చిన్నగూడూరు,నవంబర్26,ప్రభాతవార్త

రాజ్యాగం దినోత్సవం సందర్భంగా పగిడిపల్లి, గుండంరాజుపల్లి గ్రామాల్లో పనిదినాలు చేసిన, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించిన కార్మికులకు మంగళవారం చిన్నగూడూరు మండల అధికారి రామారావు సన్మానించారు. అదేవిధంగా గుండంరాజుపల్లి పాఠశాలలో వర్షపు నీటిని సంరక్షించేందుకు సంబందించిన పనిని ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని పలు ఉపాధి పనులను వివిధ గ్రామా ప్రంచాయతీలలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటు హాక్కు వజ్రాయుధంతో సమానం

నెల్లికుదురు,నవంబర్ 26, ప్రభాతవార్త

ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన హాక్కు ఓటు వజ్రాయుధంతో సమానమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డీనేటర్ మర్సకట్ల అనీల్ కుమార్ అన్నారు.మంగళవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినొత్సవం వేడుకల్లో బాగంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు.అనంతరం పలువురు ఉపన్యసించడంతోపాటు అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా యువత పాటుపడాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు కవిరాజ్, నాగేశ్వర్‌రావు, రామ్మూర్తి, సుధాకర్,శ్రీనివాస్,వెంకటేశ్వర్లు,బాబు,యాకన్నతోపాటు అద్యాపకేతర బృందం లక్ష్మన్,సైదా,గౌరి శంకర్,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాలనపై కళాజాత

నెల్లికుదురు(దంతాలపల్లి),నవంబర్ 26,ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కుమ్మరికుంట్ల, వేములపల్లి,రామంజపురంతోపాటు పలు గ్రామాల్లో మంగళవారం గాయకుడు గిద్దె రామనర్సయ్య కళాబృందంచే కాంగ్రేస్ పార్టీ పాలన,6గ్యారెంటీల అమలుపై కళాజాత నిర్వహించారు.ఈ సందర్భంగా పాటలు,మాటలతో ప్రభుత్వం ఇచ్చిన ఉచితబస్సు సౌకర్యం,గృహాజ్యోతి,గృహలక్ష్మి,రైతు బరోసా,పెన్షన్లు వంటి పథకాలపై ప్రజలకు అవగాహాణ కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంఘం మండల కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి,నవంబర్ 26,ప్రభాతవార్త





దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల కమిటీ ఎన్నికను జిల్లా వ్యవస్దాపక అధ్యక్షులు కత్తుల మల్సుర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా చంద్రయ్య,ఉపాద్యక్షులుగా సాగర్,ప్రధాన కార్యదర్శిగా సుజాత,సహాయ కార్యదర్శిగా దాసరి రజిత,కోశాధికారిగా పూర్ణచందర్‌లను ఎన్నుకున్నారు.

# విజయోత్సవాలు పండుగ వాతావరణంలో జరుపుకోవాలి

**పంచాయతీ, అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

*గూడూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి యేడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలను గ్రామాలలో పండుగ వాతావరణం మధ్య జరుపుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు మండలంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ మేరకు గూడూరు గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో నూతనంగా చేపట్టనున్న భవన నిర్మాణానికి, ఆ తర్వాత లైన్‌తండాలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తున్నదని, గ్రామ పంచాయతి భవనాలు, అంగన్వాడీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారం చేపట్టిన తర్వాత పూర్తి స్థాయిలో అమలు చేస్తూ ప్రజలకు లబ్ధి చేకూర్చడం జరుగుతున్నదన్నారు. ఇంకా మిగిలినవి ఏమున్నా రానున్న రోజుల్లో వాటిని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని పేదలందరికీ నూతన సంవత్సర కానుకగా జనవరి నుండి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణి చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలను



అర్హులకు అందిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదన్నారు. రైతు రుణమాఫీ కింద ఇప్పటికే రూ.18వేల కోట్లు పంపిణీ చేసిన ప్రభుత్వం రానున్న రోజుల్లో మరో రూ.13వేల కోట్లు ఇందుకొరకు వెచ్చించనుందన్నారు. రైతు భరోసా కూడా అందివ్వనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కొరకు పక్కా భవనం కావాలని లైన్‌తండా వాసులు చేసిన విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల వ్యయంతో ఇక్కడ అంగన్వాడీ భవనాన్ని మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాగా మండల పర్యటనలో తొలుత లక్ష్మీపురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, జిల్లా నాయకులు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, ఎం ప్రదీప్‌రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

## కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన డిఇఓ

*గూడూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)*



మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన డిఇఓ వార్షిక పరీక్షల్లో పది జిపిఎతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఇందుకొరకు అభ్యాస దీపికలు సాధన చేయాలని, ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ పలు సూచనలు చేసారు. గురుకులంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. అనంతరం గురుకులం ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించి వంటశాలలో భోజనం తయారు చేస్తున్న తీరును గమనించారు. కూరగాయల నాణ్యతను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. బాలికలకు పలు ఆరోగ్య సూచనలను చేసిన డిఇఓ ప్రతి రోజు పిల్లల ఆరోగ్య సమాచారం నమోదు చేయాలని ఆదేశించారు.

# చవకబారు విమర్శలు మానుకోవాలి

*గూడూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

బిఆర్ఎస్‌పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న చవకబారు విమర్శలు మానుకొని హుందాతనంతో మెదలాలని గూడూరు మండల మాజీ వైస్ ఎంపిపి ఆరె వీరన్న, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావులు అన్నారు. గూడూరులో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఫార్మా కంపెనీల పేరుతో పేదల భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మహబూబాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నానుద్దేశించి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి మాట్లాడిన తీరుపై వారు అభ్యంతరం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను విమర్శించే స్థాయి ఈ నాయకులకు లేదన్నారు. పదేళ్ల



పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరలను అందించడంతో పాటు రైతుబంధు అమలు చేసిన విషయాన్ని విస్మరించవద్దన్నారు. మహబూబాబాద్‌లో అభివృద్ధి పనుల కొరకు గిరిజనుల నుండి సేకరించిన భూములకు ఎకరానికి రూ.24 లక్షల చొప్పున చెల్లించి కొనుగోలు చేసారని, ఆ భూముల్లో ప్రజా ప్రయోజనాల కొరకు కలెక్టరేట్ భవన సముదాయం, మెడికల్ కళాశాల నిర్మించారన్నారు. ఈ సమావేశంలో చీదురు వెంకన్న, రహీంపాషా, కటార్‌సింగ్, దేవేంద్రచారి, సురేష్‌నాయక్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

*కేసముద్రం, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

మండలంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ జిల్లా కమిటీ సభ్యులు మర్రిపెల్లి మొగిలి, జాటోతు బిచ్యాలు డిమాండ్ చేసారు. ఈమేరకు మంగళవారం స్థానిక తహసిల్ కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెన్షన్ల కొరకు ధరఖాస్తు చేసుకొని ఉన్న వారందరికీ ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని, రేషన్‌కార్డులు లేనివారందరికీ కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధరఖాస్తుదారులు నాలుగు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వృద్దులు, వితంతువులు, వికలాంగులకు అందజేస్తున్న ఆసరా పెన్షన్ మొత్తాలను పెంచాలని, రైతు భరోసా అందించాలని, రైతు



రుణమాఫీని అందరికి వర్తింపజేయాలని, లోన్స్ రిషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉల్లి రాజేశ్వర్‌రావు, కీర్తి సదామోహన్, దయ్యాల కుమారస్వామి, గుండు లక్ష్మీనర్సయ్య, కందుకూరి రమేష్‌చారి పాల్గొన్నారు.

## కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం

*గూడూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరుశురాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విశిష్టతను, గొప్పతనాన్ని వివరించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను అనుభవిస్తూ బాధ్యతతో కూడిన చదువులు కొనసాగించి ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాల హాజరు శాతాన్ని పెంచుకొని ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ సిహెచ్ చిట్టిబాబు, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబాలకు సాయం

*గూడూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

తమతో పాటు పాఠశాల విద్యను కొనసాగించి అర్థాంతరంగా తనువులు చాలించిన యువకుల కుటుంబాలను వారి క్లాస్‌మేట్స్ పరామర్శించి తమ వంతు సాయమందించారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన వారిలో తొమ్మిది మంది మృతి చెందగా వారి క్లాస్‌మేట్స్ మంగళవారం ఆయా కుటుంబాల వారిని కలిసారు. మృతి చెందిన వారిలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పూనెం వీరస్వామి, బత్తుల విజయ్, నగరి సంతోష్, లింగాల వెంకటేష్‌ల కుటుంబాలను మంగళవారం కలిసిన ఆ బ్యాచ్ మిత్రులు బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందజేసారు. ఈ కార్యక్రమంలో భూక్య సురేష్, నీలపురి వెంకన్న, గడిల కార్తీక్, చారి, సుధాకర్, ప్రవీణ్, రాజేందర్‌లు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

*కేసముద్రం, నవంబర్ 26, (ప్రభాతవార్త)*

కేసముద్రం మండల కేంద్రంలో స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. మండలంలోని రైతులు కలిసి ఏర్పాటు చేసుకున్న రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమన్నారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ సొల్లేటి జైపాల్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్ సంకు శ్రీపాల్‌రెడ్డి, బండి వెంకన్న, జూకంటి కుమారస్వామి, చాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి గంగారం

*నవంబర్26(ప్రభాతవార్త)*



మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రము లో డిసెంబర్ 1 న జరిగే టిఎస్ యూటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి పిలుపునిచ్చారు. గంగారం మండల విద్య వనరుల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి హాజరై మాట్లాడుతూ ఈ మహాసభ లో తెలంగాణ విద్యారంగ పరిస్థితులు, విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయ సమస్యల పరిష్కార మార్గాల మీద చర్చిస్తామన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి కార్యదర్శులు సోమశేఖర్ మల్లారెడ్డి.. తదితరులు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడ మండల అధ్యక్షులు పూనెం రామచందర్ మండల ప్రధానకార్యదర్శి బోడ మంగీలాల్ సీనియర్ సభ్యులు ఈసం నరసింహారావు చుంచ.శ్రీనివాస్ వజ్జ.శ్రీరాములు డి.మోహన్ లాల్ పాల్గొన్నారు.



## పోలీసు బెటాలియన్ రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క

**ములుగు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
ములుగు మండలం లోని ఇంచర్ల గ్రామంలో జాతీయ రహదారి రోడ్డు నుండి సిఆర్పిఎఫ్ బెటాలియన్ వరకు 35 లక్షల నిధులతో నూతన సి.సి. రోడ్డు నిర్మాణము, 50 లక్షల నిధులతో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, డిప్యూటి కామాండెంట్ ఎన్ పి రజిత, అసిస్టెంట్ కామాండెంట్ చామి నారాయణ, మేజర్ మని బాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగొద్దు

### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**మహబూబాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్ అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రైతులకు వెంటనే డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ లో రాష్ట్ర మంత్రులు ధాన్యం కొనుగోళ్లపై పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టోప్పో, వీరబ్రహ్మాచారి, ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్‌డిఓ మధుసూదనరాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ప్రేమ్‌కుమార్, డిఎవో విజయనిర్మల, డిహెచ్ఎస్ఓ మరియన్న, డిఎంఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డియం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలను పక్కాగా నమోదు చేయాలి కలెక్టర్ ప్రావిణ్య..



**ప్రభాతవార్త సుబేదారి:**
సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే )లో పేర్కొన్న అన్ని వివరాలను ఎన్యుమరేటర్ సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు జాగ్రత్తగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ను ఎన్యుమరేటర్ల సమక్షంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు సర్వే వివరాలను నమోదు చేస్తున్నారని, ఇప్పుడు వరకు ఎన్ని పూర్తి చేశారని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ సర్వే వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా పకడ్బందీగా డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. ఇచ్చిన సర్వే వివరాలతో కూడిన పత్రాలు, ఆన్లైన్లో నమోదు చేసిన వాటి సంఖ్యను సరిచూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల వేసిన ఆదివాసీ సంఘాల జెఏసి..**
**5,6 షెడ్యూల్స్ పటిష్టంగా అమలు చేయాలని**
**డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు**
**గిరిజన ఎమ్మెల్యేలు రాజకీయ పార్టీలకు**
**ఊడిగం చేస్తున్నారని మండిపాటు...**
**ఏజెన్సీలో గిరిజనుల సంపద కొల్లగొడుతున్న ఎందుకు నోరు మెదపడం**
**లేదని ప్రశ్నిస్తున్న ఆదివాసీ సంఘాలు...**
**అభివృద్ధి బలిపీఠం పై పది కోట్ల ఆదివాసీల అస్థిత్వం...**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగం ఆమోదించబడి నేటికీ 75 వసంతాలు అయినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసీ సంఘాలు ఆరోపించారు. మినీ రాజ్యాంగం అయిన ఐదో షెడ్యూల్ పాలకుల నయవంచక విధానాల కారణంగా అమలుకు నోచుకోవడంలేదని ఆదివాసీ జేఏసి పేర్కొనద్ది. మంగళవారం ప్రభుత్వ విశ్రాంతి భవనంలో ఆదివాసీ జేఏసి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అమోదించినట్టు ఆదివాసీ జెఏసి నాయకులు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని పాఠశాల స్థాయి నుండే పౌరులకు భోదించాలని పాలకులను కోరినారు. ఈ దేశంలో రాజ్యాంగ పుట్టుకే ఒక సవాలు అన్నారు. ఈ దేశంలోని మనువాదులను ఎదిరించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బలమైన రాజ్యాంగాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ దేశాన్ని శతాబ్దాలుగా పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాలు, సతీ సహగమనం, వెట్టి చాకిరి, సంఘ బహిష్కరణ లేక వెలి, జోగిని వ్యవస్థ, కుల వ్యవస్థ, అంటరాని తనం, బాల కార్మిక వ్యవస్థలను భారత రాజ్యాంగం అంత మొందించింది అని వారు పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఐదు, ఆరు షెడ్యూల్స్ రూపొందించుటకు రాజ్యాంగ కమిటీ సభ్యులు అయిన డాక్టర్ జై పాలు సింగ్ ముండా కూడా ఒక ప్రధాన కారణం అన్నారు. భారత రాజ్యాంగంలోనే మరో మినీ రాజ్యాంగంగా చెప్పబడుతున్న ఐదో షెడ్యూల్ గిరిజన ప్రజా ప్రతినిధుల లోపభూయిష్ట విధానాల వల్ల అమలుకు నోచుకోవడంలేదని దుయ్యబట్టారు. గిరిజన ఎమ్మెల్యేలు రాజకీయ పార్టీలకు ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన భూములు అన్యక్రాంతం అవుతున్న, వలసలు పెరిగి గిరిజన సంపద కొల్ల గోడుతున్నా ఎందుకు నోరుమెదపడం లేదని నిలదీశారు. గిరిజన సలహా మండలి ఏర్పాటు ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాదానం చెప్పాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేసాయి. దేశంలోని పది కోట్ల ఆదివాసీల అస్థిత్వం అభివృద్ధి బలి పీఠం పైన వేలాడుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. నేటికీ బడి, రోడ్లు లేని గ్రామాలు అనేకం ఉన్నాయన్నారు. వైద్యం, విద్య, ఉపాధి అవకాశాలు లేక దుర్భారమైన జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. నేడు భారత రాజ్యాంగం పెను సవాళ్లు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనం గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరినారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్, గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి, ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్దబోయిన సర్వేష్, జీఎస్పీ జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ప్రతాప్, మహేష్, గోపినాధ్, ఉయిక గోపి, విజయ్, ఇర్ప రాజు, నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## వైద్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలి

### డిఎంఅండ్ హెచ్ఓ డా.సాంబశివరావు




**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త**
సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలతో సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అన్నారు. చెన్నారావుపేట, ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంగళవారం సందర్శించి ఉద్యోగులకు ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. అలాగే రికార్డులు రిజిస్ట్రర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం మహిళలకి ప్రత్యేకంగా పరీక్షలు చేసి మందులు ఇవ్వడం, అవసరం అయితే పెద్ద సెంటర్‌కి రేపర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోశ వ్యాధులు, హార్ట్ ఎటాక్స్, చర్మ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ అరుణ్‌చంద్ర, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సరోజ, పల్లె దావఖాన డాక్టర్లు, డిప్యూటీ డిఓ అనిల్ కుమార్, సిహెచ్ఓ భద్రయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీలకు 3కోట్ల 10లక్షలు మంజూరు..

### మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు

**కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త :**
మంథని నియోజకవర్గం లోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 5 మండలాలకు గాను 12 అంగన్వాడి కేంద్రాలు మరియు 8 గ్రామపంచాయతీ నూతన భవనాలకు 3 కోట్ల 10 లక్షలు మంజూరు చేయించిన మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మల్హార్ రావు, పలిమెల మండలాల్లో 12 అంగన్వాడి కేంద్రాలను మరియు 8 గ్రామపంచాయతీ నూతన భవనాలను గుర్తించి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకుమంగళవారం కలెక్టర్ భవనాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు... కాటారం మండలంలోని నూతన అంగన్వాడి భవనాలు..చిద్నేపల్లి, లక్ష్మీపూర్ (దామెర కుంట), దేవర్నాపల్లి (రేగుల గూడెం), గుండ్రాత్ పల్లి, అదేవిధంగా కాటారం మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలు.. శంకరంపల్లి, ధర్మసాగర్, రేగుల గూడెం, అంకుసాపూర్, మహా ముత్తారం మండలంలోని నూతన అంగన్వాడి భవనాలు.. గండి కామారం2, పోలారం, శ్రీపాద కాలనీ (కొర్లకుంట), మహాదేవపూర్ మండలంలోని నూతన అంగన్వాడి భవనాలు.. సూరారం 1, బెగ్లూర్1, బ్రాహ్మణపల్లి2, మహాదేవపూర్ మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలు.. బెగ్లూర్, సూరారం, మల్హార్ రావు మండలంలోని నూతన అంగన్వాడి భవనాలు..పెద్ద తుండ్ల 1, రుద్రారం 1, మల్హార్ రావు మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలు.. రుద్రారం, పలిమెల మండలంలోని నూతన గ్రామపంచాయతీ భవనాలు.. దమ్మూరు, సీసీ రోడ్స్ సీసీ డ్రైన్స్ కాటారం మండలం.. కాటారం సిసి డ్రైన్ శ్రీపాద కాలనీ 10 లక్షలు, సీసీ రోడ్డు వివేకనంద స్కూలు నుండి అయ్యప్ప టెంపుల్ వరకు 5లాక్, సీసీ రోడ్డు శ్రీ హర్షిత డిగ్రీ కాలేజ్ నుండి ఓల్డ్ సినిమా టాకీస్ వరకు 5లాక్, సీసీ రోడ్డు ఉదయ్ ఇంటి నుండి అయ్యప్ప టెంపుల్ వరకు 5లాక్, సీసీ రోడ్డు బాజీ ఇంటి నుండి ఎండి బాబర్ ఇంటి వరకు 5లాక్, సీసీ రోడ్డు బజార్ ఓదెలు ఇంటి నుండి ఇప్పల గూడెం రూట్ వరకు 4లాక్, సీసీ రోడ్డు పర్లపల్లి నారాయణ ఇంటి



నుండి మార్కెట్ రోడ్డు వరకు 8లాక్, సీసీ రోడ్డు ఖమ్మం రాజయ్య ఇంటి నుండి పెనుగొండ సురేష్ ఇంటి వరకు 4లాక్, సిసి డ్రైన్ తయూబ్ ఇంటి నుండి మార్కెట్ రోడ్ వరకు 8లాక్, మంజూరైన ప్రతి అంగన్వాడి కేంద్రానికి 8 లక్షల రూపాయలను ఎన్ఆర్ఈజీఎస్, ఇతర నిధులనుండి 5 మండలాలకు గాను 12 అంగన్వాడి కేంద్రాలు మరియు 8 గ్రామపంచాయతీ నూతన భవనాలకు మరియు సీసీ డ్రైన్ అండ్ సిసి రోడ్స్ 3 కోట్ల 10 లక్షలు మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాలకు కలెక్టర్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మల్హార్ రావు, పలిమెలమండలాల్లో మంజూరైన గ్రామాలు అంగన్వాడి కేంద్రాల భవనాలకు, గ్రామపంచాయతీ భవనాలు సంబంధించిన గ్రామాలలోనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## సింగారంలో కార్డెన్ సెర్చ్

**ఐనవోలు, ప్రభాతవార్త :**
మండలంలోని సింగారం గ్రామంలో మామునూరు ఏసిపి తిరుపతి ఆ ధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు పదివేల విలువగల నిషేధిత గుట్కా, అను మతి లేని మద్యం బాటిల్లను సీజ్ చేసినట్లు ఏసిపి చెప్పారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామా ల్లో ఎటువంటి అసాంఘిక కార్యక ర్తలకు పాల్పడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పర్వ తగిరి, మామునూర్, గీసుకొండ సిఐ లు రాజగోపాల్, రమేష్, మహేందర్, ఐనవోలు, మామునూర్, పర్వతగిరి, గీసుకొండ ఎస్సైలు పస్తం శ్రీనివాస్, రాజు, కృష్ణవేణి, ప్రవీణ్, రాజు 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.



## తండ్రికి తగ్గ తనయుడు

**-సంకా సిద్ధాంత్ దాతృత్వం అభినందనీయం**

**-జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి**

మహబూబాబాద్ టౌన్,నవంబర్26,ప్రభాతవార్త:



తండ్రికి తగ్గ తనయుడు సంకా సిద్ధాంత్ అని అతని దాతృత్వం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్‌రెడ్డి అన్నారు. సంకా బద్రినారాయణ కుమారుడు ఎన్.ఆర్.ఐ సంకా సిద్ధాంత్ మధవపురం పాఠశాలలోని పదొవ తరగతి విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం రూ.15వేల చెక్కును జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు. అదేవిధంగా పదొవ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, జామెట్రీ బాక్స్, పరీక్ష కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఈవో మాట్లాడుతూ దాతృత్వం అనేది మానవుని గొప్ప గుణం అని అది దేవుడిచ్చిన వరం అని విశాల హృదయం ఉన్న సంకాసిద్ధాంత్ లాంటి వారికే ఇది సాధ్యమవుతుందన్నారు. రాబోయే పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 10/10 జిపిఏ సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు లచ్చిరాంనాయక్, ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, పరమాత్మచారి, బాబురెడ్డి, సుజాత, సౌభాగ్య, హైమావతి, వీరన్న, మమత తదితరులు పాల్గొన్నారు.

## సొలెంవారి కుంటలో మట్టి అక్రమ రవాణా

బయ్యారం,నవంబర్26,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని బయ్యారం రెవెన్యూ పరిధిలో అనుమతులు లేకుండా సొలెం వారి కుంట నుండి చెన్నంగల గడ్డ గ్రామ శివారు రెవెన్యూ పరిధిలలో గత కొన్ని రోజులుగా అక్రమార్కుల జెసిబి యంత్రంతో మట్టి తవ్వకాలు చేస్తూ భారీగా అదాయం గడిస్తున్నారు. ఇట్టి మట్టిని గృహ నిర్మాణాలకు విక్రయాలు చేస్తున్నారు. మండలంలోని కోళ్లఫారాలు, నూతనంగా నిర్మించే గృహ నిర్మాణాలకు ట్రాక్టర్‌ల సహాయంతో చేరవేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తనట్లు చూడడంపై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మట్టితొలకాల వెనుక పాత్రికేయులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఎస్సైని సన్మానించిన అంబేద్కర్ యువజన నేతలు

బయ్యారం,నవంబర్26,ప్రభాతవార్త:



రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా బయ్యారం ఎస్సై రెండు రివార్డులు తీసుకున్న సందర్భంగా బయ్యారం ఎస్సి కాలనీ, అంబేద్కర్ యువజన సంఘం, కాంగ్రెస్ పార్టీ, ఎస్సి సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సై తిరుపతిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఉపేందర్, నాగమణి, నర్సయ్య, పొతురాజు, అలెగ్జాండర్, నాగరాజు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మరిపెడ,నవంబర్26,ప్రభాతవార్త:

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని వీరారం పాఠశాలలో హెచ్.ఎం లక్ష్మి నిర్మల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పిఠికను విద్యార్థిని విద్యార్థులతో పాటు అద్యాపక బృందం సామూహికంగా పఠించారు. ఉపాధ్యాయులు మధు, రవి, జానకి, మరెడ్డి, వెంకట్, అనిల్, వెంకన్న, మధుబాబు పాల్గొన్నారు.

## మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

మహబూబాబాద్ రూరల్,నవంబర్26,ప్రభాతవార్త:



మనువాదుల చెర నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సాయిదత్త ఒకేషనల్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో అనేక కులాలు, మతాలు, భాషల జాతులను ఒకే విలువతో కూడిన గొప్ప రాజ్యంగాన్ని అంబేద్కర్ అందించాడన్నారు. నేటి సమాజంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రశ్నించే మేధావులను దేశద్రోహం కింద జైల్లో నిర్భందిస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్‌లకు కారుచౌకగా విక్రయిస్తున్నారని అన్నారు. నిరంకుశ పాలనను అడ్డుకొని భవిష్యత్ తరాలకు రాజ్యాంగాన్ని అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకన్న, ఎల్లయ్య, మంజిలాల్, కిషన్, సందీప్, శంకర్, ప్రేమ్‌రక్షిత్, పృద్విరాజ్, గణేష్, సంపత్, సారమ్మ, మౌనిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

కురవి,నవంబర్26,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్త చూడాలన్నారు. మౌళిక వసతులు కల్పించాన్నారు. అధికారులు రైతులకు ఇబ్బందులు కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాలం రవీందర్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, వీరభద్రం, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే రైతులకు న్యాయం

కురవి,నవంబర్26,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు సరైన న్యాయం జరుగుతుందని మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పనుల్లో భాగంగా మంగళవారం మండలంలోని నల్లెల గ్రామంలో డొంక రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల ఇబ్బందుల దృష్ట్యా ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎపివో యాకాంబ్రం, ఈసి కైలా, మల్లయ్య, కందయ్య, ఉప్పలయ్య, నారాయణ, రాంబాబు, ఉపేందర్, వెంకన్న, మల్లయ్య, భద్రయ్య, ముస్తాఫా, శ్రీను, నాగరాజు, శ్రీధర్, బస్వమణి తదితరులు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్ ను సమర్ధవంతంగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్,నవంబర్26,ప్రభాతవార్త:



ఉపాధ్యాయులు పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలని పర్వతగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు అన్నారు. మంగళవారం యుపిఎస్ మల్యాల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ అచివ్‌మెమెంట్ సర్వే డిసెంబర్ 4న పరీక్ష ఉన్నందున విద్యార్థులను సిద్దం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో తాజా కూరగాయాలను మాత్రమే ఉపయోగించాలని వాటిని ప్రతిరోజు ఉప్పు నీటితో శుభ్రం చేసిన తర్వాతనే వంట చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు టెస్టింగ్ రిజిస్టర్ ఉపయోగించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు చీనా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేజీబీవీ సమస్యలపై దశలవారిపోరాటం

మహబూబాబాద్‌రూరల్,నవంబర్26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగులకు టైమ్ స్కేలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 27,28, పాఠశాలస్థాయిలో భోజన విరామ సమయంలో ఆందోళన కార్యక్రమాలు ప్రారంభించాలని, జనవరి 28న హైద్రాబాద్‌లో మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మురలీకృష్ణ, యాకుబ్, మంజుల, శ్రీదేవి, మున్ని, ఉష, విజయ, స్వరూప, పార్వతి, సరోజ, దుర్గాలక్ష్మి, సుధ, వసంత పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది

గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:



భవిష్యత్ తరతరాలకు సమానత్వం, స్వేచ్ఛా హక్కులు సద్వినియోగం చేసుకునేవిధంగా భారతరత్న డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్ రచించిన అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎస్సై జీనత్‌కుమార్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ ధినోత్సవం సందర్బంగా వివిధ పార్టిల, సంఘాల నాయకులు, వారితో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని రక్షకభట నిలయం సమీపంలోని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు అత్యున్నత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలించుకొనే విధంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటు, స్వేచ్ఛా సమానత్వంతో అభజవృద్దిని సాధించుకోవడమే లక్ష్యంగా అన్ని రాజకీయపార్టిలు, ప్రజాస్వామ్యవాధులు, యువత, ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చడానికి ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయితీ కార్యదర్శి అజ్మీర కిషన్‌నాయక్, మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, విగ్రహ వ్యవస్థాపక అద్యక్షులు నేతగాని నాగేశ్వరావు, బిఆర్ఎస్ మండల అద్యక్షులు సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మేజర్ గ్రామపంచాయితీ మాజీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఏఎంసి మాజీఅద్యక్షులు భూక్య నాగేశ్వరావు, గుగులోత్ శ్రీనివాస్, మండా రాముగౌడ్, గులగట్టు బాబు, లాయర్ హరినాయక్, వివిధ పార్టిల నాయకులు, మేధావులు, యువత, తదితరులున్నారు.

## ఉప ఓటరుజాబితాపై అభిప్రాయాలు సూచించాలి

*గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయితీలో ప్రచురితమైన ఉప ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభిప్రాయాలు స్థానిక అధికారులకు తెలియజేయాలని ఎంపిడిఓ మంగమ్మ కోరారు. ఉప ఓటరు జాబితాపై మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ రాజకీయ పార్టిల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా గ్రామాపంచాయితీలలో ఉప ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందన్నారు. ఈ ఉప ఓటరుజాబితాపై ఎటువంటి అభ్యంతరాలు, సలహా, సూచనలు ఉన్నా స్థానిక అధికారులకు తెలియజేసి సహకరించాలని సూచించారు. రానున్నా స్థానికసంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు విధిగా సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వివిధ రాజకీయ పార్టిల నాయకులు ధనియాకుల రామారావు, కట్టెబోయిన శ్రీనివాసన, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శీలంశెట్టి రమేష్, మండా రాముగౌడ్, రమేష్, తదితరులున్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తిశ్రద్దలతో ఘనంగా కార్తీక దీపోత్సవం

*గార్ల, నవంబర్26 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీభవానీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో దశమి సోమవారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్దలతో వైభవంగా కార్తీక దీపోత్స వం నిర్వహించారు. కార్తీమాసోత్స వాలలో భాగంగా కార్తికమాస ం శివుడికి ఎంతో ఇష్టమైన మాసం కావడం కార్తిక మాసంలోని చివరి సోమవారం కావడంతో స్థానిక భవానిసమేత రామలింగస్వామి ఆలయంలో అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రోత్స రణలతో భక్తులతో శివుడికి రుద్రాభిషేకం, బిల్వార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అత్యధికంగా మహిళలు పాల్గొని ఆవరణంలో మట్టిదీపాలలో నూనెవత్తులు వేసి శివలింగం, త్రిశూలాకారం, శివపార్వతుల ఆకారం, ఓంకారం వివిధ రూపాలలో దీపాలను వెలిగించి దీపోత్స వం ఘనంగా నిర్వహించి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను తీర్చుకొని, కుటుంబాలను ఆరోగ్యంగా, ఆర్థికంగా సుఖశాంతులతో ఉండేవిధంగా చూడాలని ఆపరమేశ్వరుడిని కోరుకున్నారు. దీపం జ్యోతి పరబ్రహ్మా.. దీపంజ్యోతి మహేశ్వర దీపేనా సాద్యతే సర్వం. సంధ్యాదీపం నమోస్తుతే. మహావిష్ణువుతో సమానమైన దేవుడు, గంగతో సమానమైన తీర్థం, కార్తిక మాసంతో సమానమైన మాస ం లేదని అంటారని ఈసందర్బంగా అర్చకులు వివరించారు. ఈకార్యక్రమంలో అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*గార్ల, నవంబర్26 ప్రభాతవార్త:*

అసమానతలు లేకుండా ప్రతిఒక్కరికి విద్యఅందాలనే లక్ష్యంగా రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐవి రాజకుమారి అన్నారు. భారతరాజ్యాంగ ఆవిర్భావ ధినోత్స వం సందర్బంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అడపాల ప్రసాదరావు ఆద్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించి, అంబేద్కర్ ఆశయాలు, లక్ష్యాలను విద్యార్థులకు వివరించారు. విద్య సమాజానికి దిక్సూచిలా పనిచేస్తుందని, ప్రపంచదేశాలకు మనభారత రాజ్యాంగం ఆదర్శంగా నిలుస్తుందని, స్వేచ్చా, సమానత్వం హక్కులు మన జీవితంలో భాగమన్నారు. ప్రతిఒక్కరు విద్యనేర్చుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ ప్రవేశికలోని ప్రతిజ్ఞను అందరిచేత ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో కళాశాల సీనియక్ అద్యాపకులు చాంప్లా, వేముల రవీందర్, గొడుగు సోమన్న, భాణోత్ జోగ్యానాయక్, టి. నాగేశ్వరావు, డాక్టర్ యు. శ్రీనివాసరావు, రాంబాబు, సుజాత, లక్మారావు, స్రవంతి, సంధ్య, నాన్ టీచింగ్ సిబ్బంది విమల, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

## అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

*తరిగొప్పుల, నవంబరు 26 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని కమ్మరిపేట కాలనీకి చెందిన నాల్గవ నూతన అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తిచేసి అంగన్‌వాడీ పిల్లలకు కేంద్రాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా చరనయలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, నాయకులు వెంకట్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్, భూక్య జూంలాల్, శ్రీనివాస్‌రెడ్డి, చెన్నూరి సంజీవ, వంగరామరాజు, మహిపాల్, సుధీర్, జైపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతాం

**- రూ.55లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

*రఘునాథపల్లి, నవంబరు 26 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలం అంటే నాకెంతో అభిమానమని, మండలాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతాం అని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి బాటలో నడుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని కోమల్ల గ్రామంలో జీపీ భవనం శంకుస్థాపన, సీసీరోడ్డు అంగన్‌వాడీ భవనం పనులకు రూ.55లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకుని డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ మేకల నరేందర్ వరలక్ష్మీ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మండలం అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు తనవంతు పూర్తిస్థాయిసహకారాలు ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో ప్రతీ కార్యకర్తకు పార్టీలో న్యాయం జరిగే విధంగా ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డా.బి.కృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మాజీ జడీనపటీసీ జగదీష్ చందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు గాదెరమేష్ పటేల్, తోటకురి రమేష్, భాషుమియా, మండల పార్టీ అధ్యక్షులు కోళ్లరవి, జిల్లా నాయకులు లింగాజీ, మహేందర్‌రెడ్డి, పోకల శివకుమార్, బొల్లపల్లి కుమారస్వామి, డా.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## బొనకొల్లూరు గ్రామాభివృద్ధికి కృషి

*బచ్చన్నపేట, నవంబరు 26 ప్రభాతవార్త :*

మండలంలోని వెనుకబడిన గ్రామమైన బొనకొల్లూరు గ్రామాభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోనకొల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రూ.5లక్షల సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బోనకొల్లూరు గ్రామాభివృద్ధికోసం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేసి గ్రామాభివృద్ధికోసం సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత, బీఆర్ఎస్ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## ప్రతిపక్షాన్ని విమర్శించడం మానుకోవాలి

*పాలకుర్తి, నవంబరు 26 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాన్ని విమర్శించడం మానుకోవాలని బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ అన్నారు. పాలకుర్తి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సోమవారం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్స వంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అధికారం శాశ్వతం కాదన్నారు. పాలకుర్తిని అభివృద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లి దయాకర్‌రావుకు దక్కుతుందన్నారు. అభివృద్ధిపై దృష్టిపెట్టకుండా ప్రతిపక్షాలను విమర్శించడం మానుకోవాలన్నారు. చాకలి ఐలమ్మ మార్కెట్ అనేది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తికి మార్కెట్ యార్డు మంజూరు చేసి దానికి చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ అని పేరు పెట్టింది కేసీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు అనే విషయం ఒకసారి గుర్తుచేసుకుంటే మంచిదని ఈసందర్భంగా తెలియచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి.మదర్, ఎఫ్ఎస్‌సి ఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, ఎఫ్ఎస్‌సి ఎస్ వైస్‌చైర్మన్ కారుపోతుల వేణు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు కడుదల కర్ణాకర్‌రెడ్డి, యాకుబ్‌నాయక్, గణేష్, జోగు గోపి, పాపారావు పాల్గొన్నారు.

## బిర్సా ముండా చిత్రపటానికి ఘనంగా నివాళులు

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :*



జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధ్యక్షతన నవంబరు 15న ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఈనెల 26వరకు జిల్లాలోని ఎంపిక చేసిన ఆరు మండలాల్లోని తొమ్మిది గ్రామాలలో ఈ వేడుకలను నిర్వహించగా మంగళవారం ముగింపురోజు సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ప్రేమకళ, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగంపట్ల విద్యార్థులకు అవగాహన

*జనగామ టౌన్, నవంబరు 26 ప్రభాతవార్త :*

నేషనల్ లా డే సందర్భంగా జిల్లాన్యాయ సేవాధికారి సంస్థకార్యదర్శి సీనియర్‌సివిల్‌జడ్జి సి.విక్రమ్ న్యూక్రియేషన్ స్కూల్‌లో మంగళవారం భారత రాజ్యాంగం గురించి స్కూల్ పిల్లలకు వివరించారు. భారతదేశంలో రాజ్యాంగం ఏర్పడడానికి కారణం, రాజరిక నిర్మూలన ఎలా జరిగింది, ప్రజాస్వామ్యం ఎలా ఏర్పడిందనే అంశాలపై పిల్లలకు వివరించారు. రాజ్యాంగం 1949, నవంబరు 26న ఏర్పడిందని, ఆర్టికల్ 14చట్టం ముందు అందరు సమానమేనన్నారు. ఆర్టికల్ 17 అంటరానితనం నిషేధం గురించి వివరించారు. ఆర్టికల్ 21ఎ నిర్బంధ విద్య, విద్యాహక్కు గురించి తెలిపారు. ఆర్టికల్ 24 బాలి కార్మిక వ్యవస్థ నిషేధ చట్టంతోపాటు వివిధ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఈ జోష్నా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ రాగల శ్రీహరి, స్కూల్‌ట్రస్టు ప్రతినిది చంద్రశేఖర్, డా.వంశీ ప్రిన్సిపాలన, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడొద్దు**

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్ ఆర్**

*టేకుమట్ల, నవంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతుల సంక్షేమ అభివృద్ధికి పాటుపడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయం అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట, గుమ్మడవెల్లి, వేల్లంపల్లి ,ఏం పేడు,గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలు, తేమ లేకుండా 17 శాతం మాచర్ వచ్చే విధంగా ఆరబెట్టి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. వరి ధాన్య కొనుగోలు కేంద్ర నిర్వాహకులు 40 కిలోల 650 గ్రాముల తూకం వేయాలని, తూకంలో అవకతకవలు జరిగినట్లుగా తేలితే వరి కొలుగొని కేంద్రాల నిర్వాహకులపై, మిల్లు యజమానులపై చర్యలు తప్పవని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని విధాల వసతులు తప్పనిసరి కల్పించాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వరి ధాన్యం దొడ్డు రకం 2320 రూపాయలు, సన్నధాన్యానికి అదనంగా 500 రూపాయల బోనసులు ప్రభుత్వం ప్రకటించిందని రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పనస అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, టేకుమట్ల మండల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వై నాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి , చిట్యాల పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమోళి, మాదం కొమురయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, లింగంపల్లి కిరణ్ రావు, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, రాఘవ రెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి బోనగిరి తిరుపతి ,నాయకులు వంగ ప్రభాకర్ ,మాజీ సర్పంచ్ వంగ శ్రీలత కుమారస్వామి,మండల నాయకులు అనిల్, దాసరి కుమారస్వామి, గునిగంటి మహేందర్ గౌడ్, నాంపల్లి వీరేశం, ఎలబోయిన రాజేందర్, కొయ్యల చిరంజీవి, వయాగ్రాముల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు..

*టేకుమట్ల, నవంబర్ 26, ప్రభాతవార్త*

టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట, దుబ్యాల, మందరోనిపల్లి, వెల్లంపల్లి , కుందనపల్లి, టేకుమట్ల, గుమ్మడవెల్లి , బోర్నపల్లి, వెంకటరావుపల్లితో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరిగాయి. రాఘవ రెడ్డి పేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా టేకుమట్ల ఎంపీడీవో అనిత, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ , ఎన్ఆర్ఈజీఎస్ ఏపిడి హాజరై రాజ్యాంగానికి కట్టుబడి నడుస్తామని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశంలో ఆర్థిక అసమానతలు ఉండకూడదని, అంటరానితనం కుల వివక్షత రూపుమాపేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన మేధస్సుతో భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. నేడు పేద ప్రజలు అన్ని రంగాలలో అవకాశం కల్పించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మాధవి, టిఏ వెంకటేష్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వంగ ప్రభాకర్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చదువు మధుర మహేందర్ రెడ్డి,బోనగిరి తిరుపతి, అంగన్వాడీ టీచర్స్ వనమాల, నిర్మల, ఆశా వర్కర్ రజిత, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు చిలుక లలిత తదితరులు పాల్గొన్నారు.



## అంకితభావంతో విధులను నిర్వర్తించాలి

**నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలి**

**భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు**

*చిట్యాల, నవంబర్ 26, ప్రభాతవార్త*



వార్షిక తనిఖీల్లో భాగంగా చిట్యాల పోలీస్ స్టేషన్ ను మరియు చిట్యాల సర్కిల్ ఆఫీసును భూపాలపల్లి డిఎస్ పి సంపత్ రావు మంగళవారం తనిఖీ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ ను మరియు చిట్యాల సర్కిల్ ఆఫీస్ నీ వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని మరియు సర్కిల్ ఆఫీసులో నీ స్టేషన్ రికార్డ్స్ , సిడి ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎక్కువ గా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టికాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , బీసీ / పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని సిబ్బంది తో మాట్లాడి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం, పోలీస్ వారు చేస్తున్న సూచనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా ప్రజలకి వాటి ద్వారా కలిగే ప్రయోజనాలని అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై కఠినంగా వ్యవహారించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అదేశిస్తూ కోర్ట్ ల ద్వారా సమస్యలని పరిష్కారం చేసుకునే విధంగా ప్రజలకి సూచించాలన్నారు. ఈ కార్యక్రమం లో చిట్యాల సిఐ మల్లేష్, చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్, సెకండ్ ఎస్సై షా ఖాన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుగులోని జాతర మిగులు బడ్జెట్ రూ.3,లక్షల 50 వేలు

*ప్రభాతవార్త, రేగొండ :*



బొగ్గులోని జాతర మిగులు ఆదాయం రూపాయలు మూడు లక్షల 50 వేలు వచ్చినట్లు జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ప్రతి యేటా నవంబర్ మాసంలో కార్తీక పౌర్ణమికి ఐదు రోజుల పాటు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 18 న ముగిసాయి. జాతరలో వచ్చిన మొత్తం ఆదాయం 12 లక్షలు వచ్చాయని, అందులో దేవాదాయ శాఖ కాంట్రిబ్యూషన్ చెల్లింపు రూ.1,90,000 లు చెల్లించినట్లు తెలిపారు. జాతరలో అన్ని ఖర్చులు పోగా ఇంకా రు. 3,50,000 లు మిగిలాయని తెలిపారు. దీంతో జాతర హుండీ ఆదాయం, జాతర ఆదాయం మొత్తం ప్రతి ఏటా లెక్కలు వేయాగ జాతర ఖర్చులు పోను ఒక్క రూపాయి కూడా ఆదాయం ఎప్పుడు కూడా మిగలలేదు. ప్రతి యేటా స్వామి వారే బాకీ ఉండేవారని కానీ జాతర చరిత్రలో తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా అన్ని ఖర్చులు పోను అక్షరాల రూ.3 లక్షల 50 వేల రూపాయల మిగులు బడ్జెట్ నిల్వకు రావడం జరిగిందని జాతర చైర్మెన్ రొంటాల వెంకటస్వామి అన్నారు. జాతర ఇంత పెద్ద విజయం సాధించడానికి కృషి చేసిన గౌరవనీయులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి జాతర డైరెక్టర్ల కు,అలాగే తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలాగే తిరుమలగిరి గ్రామ ప్రజలకు పేరు పేరున ఛైర్మెన్ వెంకటస్వామి ధన్యవాదాలు తెలిపారు.

## కాలుష్య కోరల నుండి కాపాడండి

**పొల్యూషన్ బోర్డు అధికారులకు భూ నిర్వాసితుల వినతి పత్రం**

*మల్హర్ రావు, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల, కాపురం గ్రామాలలో జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనుల నుండి వెలబడుతున్న దుమ్ము మరియు విషవాయువుల నుండి కాపాడాలని తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరుతూ డేంజర్ జోన్ పరిధిలోని భూ నిర్వాసితులు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాడిచెర్ల కాపురం గ్రామాల భూ నిర్వాసితుల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి మాట్లాడుతూ గతంలో మాయ మాటలు చెప్పి మా వ్యవసాయ భూములు తీసుకున్న జెన్కో సంస్థ ప్రస్తుతం తమను పట్టించుకోవడం లేదని,డేంజర్ జోన్ పరిధిలో ఉన్న మమ్మల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన కేవలం ఇళ్లను సర్వే నెంబర్లు వేసి చేతులు దులుపుకున్నారని, బొగ్గు గాని ప్రారంభమై ఏడు సంవత్సరాలుగా గడుస్తున్న ఓపెన్ కాస్ట్ కు 500 మీటర్ల పరిధిలోనే నివసిస్తున్నామని ప్రతిరోజు బ్లాస్టింగ్ వలన విషవాయువులు వ్యాపించి గాలి కలుషితంగా మారుతుందని,అట్టి కలుషిత గాలి పీల్చడం వలన ప్రజలు వివిధ రకాల శ్వాసకోస మరియు ఇతర వ్యాధులు వ్యాపిస్తున్నాయని,కావున మమ్మల్ని డేంజర్ పరిధిలో నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వశితుల హక్కుల సాధన పోరాట కమిటీ జనరల్ సెక్రెటరీ తాండ్ర సంతోష్ ,కమిటీ సభ్యులు కొమ్ము సమ్మయ్య పాల్గొన్నారు

## సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*నెల్లికుదురు,నవంబర్ 26, ప్రభాతవార్త*

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా మంగళవారం మండల కేంద్ధంలోని విద్యావనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో సమగ్రశిక్ష ఉద్యోగులు (సిఅర్పి,ఎంఐఎస్,కంప్యూటర్ ఆఫరేటర్లు, ఐఈఅర్పి,మెసెంజర్లు) నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసర వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ..గత 15సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.విధి నిర్వాహణలో చనిపోయిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని,లేనియెడల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఉద్యోగులు బి కవిత,జె కవిత,వీరస్వామి,రవి,బాస్కర్,ఎం సుధాకర్,ఉపేందర్,రత్నపురం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్స్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో కాటారం ట్రైబల్ హ్యాండ్ బాల్ అకాడమీ విన్నర్స్

*కాటారం, నవంబర్ 26, ప్రభాతవార్త*

ఆదివారం సిరిసిల్లలో జరిగిన జూనియర్స్ 19 ఇయర్స్ బాయ్స్ టోర్నమెంట్ లో 25 జట్లు పాల్గొనగా అందులో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ అండ్ బాల్ అకాడమీ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో విన్నర్స్ గా నిలిచినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. ఈ విజయం పట్ల కళశాల ప్రిన్సిపాల్ బి. లాలు, వైస్ ప్రిన్సిపాల్ హెచ్ . రాజేందర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, పీడీ మహేందర్, పిఈటీ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.



# కలక్టరేట్ ఎదుట మహా ధర్నాబిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాంకనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి

ప్రభాతవార్త సుబేదారి:

మూడోసారి అధికారులు వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లెపు ఉపేందర్ అన్నారు మంగళవారం హనుమకొండ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల ఐక్య వేదిక సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ధర్నాకు ముందు ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి ప్రదర్శనగా హనుమకొండ కలక్టరేట్ కు వందలాది మంది కార్మికులు చేరుకున్నారు అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు లోపలికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన రైతులు కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు కలెక్టరేట్ ముందు జరిగిన మహా ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షత వహించగ ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ఏఐకేఎఫ్ రాష్ట్ర నాయకులు వల్లేపు ఉపేందర్ మాట్లాడుతూ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను సవరించాలని దేశంలోని అత్యధిక ధనవంతుల ఆదాయంపై సంపద టాక్స్ను పెంచి విద్య ఆరోగ్యం వ్యవసాయ రంగాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు నాలుగు లేబర్ కోర్సు మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలని 73 షెడ్యూలు పరిశ్రమల జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు అనేక త్యాగాలు రక్త తరువుపుతో పోరాడి సాధిస్తున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చు పార్లమెంటులో ఎలాంటి చర్చ జరగకుండా ఏకపక్షంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తీవ్రంగా మండిపడ్డారు కార్మిక వర్గానికి గుదిబండలుగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలని పనికి ఆహార పథకం పని దినాలు 200 పెంచి 600 రూపాయల




కూలీలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాములు ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య బికేఎంయు జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి ఏఐకేఎస్ పూట్నూరి రాములు పుల్లా అశోక్ మొగిలి బి మహేష్ యాకయ్య రజిత లతోపాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

నవంబర్ 26, ప్రభాతవార్త బాలసముద్రం :

టీజీఎస్ఆర్టిసి వరంగల్ రిజినల్ ఆఫీసులో ఈరోజు 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు , జోనల్ కమిటీ సభ్యులు , రీజినల్ కమిటీ సభ్యులు మరియు డిపో కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ రీజనల్ మేనేజర్ డి. విజయ భాను గారు మాట్లాడుతూ , రాజ్యాంగంలో పొందపరచిన నటువంటి మౌలిక సూత్రాలకు భంగం కలగకుండా , రాజ్యాంగంలో మార్పులు చేసుకొనుటకు అవకాశం ఉన్నందున సమాజానికి అనుకూలమైనటువంటి విధంగా ఇప్పటికీ అనేకమార్లు రాజ్యాంగంలో సవరణలు చేసుకోవడం జరిగింది, అదేవిధంగా రాజ్యాంగంలో ఉన్నటువంటి అంశాలను ప్రతి ఒక్కరు కూడా అవగాహన కలిగి ఉండి ఆ యొక్క అంశాలపై జీవన విధానాన్ని కొనసాగించాలని అన్నారు. భారత రాజ్యాంగం చాలా పటిష్టమైనటువంటి రాజ్యాంగం ఇక్కడ నియంతలకు అవకాశం లేకుండా అవకాశం ఇవ్వకుండా భారత రాజ్యాంగం భారత సమాజాన్ని ఎప్పుడు కాపాడుతూ ఉంటుందని తెలియజేయడం జరిగింది ,



ఈ కార్యక్రమంలో డిఆర్ఎం మాధవరావు గారు, అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్ నాయక్ గారు , నిని జన్ను భాస్కర్ రావు , పర్సనల్ ఆఫీసర్ అర్పిత మేడం గారు , శిలీ ఆఫీస్ సూపరెంటెంట్ బి వీరయ్య గారు , సీనియర్ అసిస్టెంట్ ఎల్లయ్య గారు , మరియు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, బట్టు స్వామి, తోట శ్రీనివాస్, ఆకారపు మురళి , ముదు రమేష్ , కరీంనగర్ జోనల్ కన్వీనర్ గద్దం తిరుపతి , వరంగల్ రీజినల్ ప్రెసిడెంట్ గుడెల్లి దేవేందర్ , రాజారపు మొగిలి , దీ శ్రీనివాస్ , బి రవి , కార్గో రామయ్య , ఎల్ జి ఎస్ కుమార్ , చక్రి , సీతారాం నాయక్ , లు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## 75 వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 26



:వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలలో దళిత రత్న అయిత యాకయ్య , అంబేద్కర్ వాది గారే శ్రీనివాస్, దళిత రత్న అయిత మల్లేష్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, దళిత సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు గబ్బెట బాబు , ఎంజీఫ్ మండల అధ్యక్షులు గిద్దే ఎల్లయ్య, ,పర్యావరణ ఉద్యమకారులు రావుల భాస్కర్ రావు, అంబేద్కర్ వాది ఐత సుధాకర్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గాడి పెళ్లి యాకన్న, అంబేద్కర్ వాది ఐత యాకయ్య, అంబేద్కర్ సంఘ మాజీఅధ్యక్షులు అయిత సంపత్, మైస కిషన్, గూడపెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

నవంబర్ 26 ప్రభాతవార్త బాలసముద్రం

:ప్రపంచంలోనే అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో సకల అసమానతలను రూపుమాపి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కులను కాపాడడం కోసం వ్రాసుకొని సమర్పించుకున్న రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువగా పరాయి పాలనకు గురై, 2500 ఏండ్లుగా 6500 కులాలకు పైగా విభజించబడిన అసమానతల సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం తీసుకురావడం కోసం రచించిన గొప్ప రాజ్యాంగం నేడు దోపిడీ పాలకుల చేతిలో బంధీ అయి రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చారని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య రక్షణ కొరకు వ్రాసుకున్న రాజ్యాంగాన్ని ఇప్పటి వరకు 106 సార్లు సవరణ చేశారని, ఈ సవరణల వల్ల ప్రజల రక్షణ కన్నా ఎక్కువగా ప్రజలను, ప్రజా ఉద్యమకారులను శిక్షించే చట్టాలను తీసుకొచ్చి ప్రజలను మరింత అణచివేస్తున్నారని అన్నారు.



రాజ్యాంగ విలువలను రక్షించి ప్రజల సంక్షేమం, బలహీన వర్గాల, మహిళల, మైనార్టీల హక్కులను రక్షించాల్సిన పాలకులు ఆయా వర్గాల ప్రజలపై అమానుష దాడులు జరిగినా చలించకపోవడమే కాకుండా దేశంలో మణిపూర్ లాంటి కొన్ని ప్రాంతాల్లో రాజ్యమే ఘోరమైన దాడులకు పాల్పడడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉ^గ్గడి సుందర్ రామ్, జె జె స్వామి, వివిధ సంఘాల నాయకులు సింగారపు అరుణ, కరుణ, హరిబాబు, సారయ్య, మన్నె హరిబాబు, ప్రభాకర్, ఎలీషా, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంతో మధురస్మృతులను నెమరేసుకున్న మడికొండ జిల్లా పరిషత్ పాఠశాల

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లాలోని మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు 22 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తమ తమ వృత్తుల్లో ఒదిగిపోయి 2024 ఆదివారం రోజున 22 సంవత్సరాలు గడిచిన బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ మళ్లీ వారు చదువుకున్న మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి విద్యాబుద్ధులు నేర్పిన గురువును ఆత్మీయ ఆత్మీయ పలకరింపుతో మధురస్మృతులను వేసుకుంటూ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ విద్యార్థిని విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందంగా గడిపారు తదనంతరం విద్యార్థిని విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులకు పాదాభివందనాలు చేస్తూ సన్మానంతో సత్కరించుకున్నారు

## కేంద్ర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన సీఎం రేవంత్ రెడ్డి , ఎంపీ డా. కడియం కావ్య .

. ప్రభాతవార్త సుబేదారి: కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు గారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయం ఏర్పాటుపై మంత్రి గారితో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మామునూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి గారిని కోరారు. దీనికి మంత్రి గారు వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు గారు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

